
www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
21 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:348

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**



మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com




## మహిళా బిల్లుకు లోక్ సభ ఆమోదం

అనుకూలంగా 454 ఓట్లు
వ్యతిరేకంగా రెండు ఓట్లు
21న రాజ్యసభలో బిల్లు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**


మహిళా బిల్లు లోక్ సభలో ఆమోదం పొందింది. ఇటీవల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ చారిత్రక బిల్లును తీసుకొచ్చిన విషయం తెలిసిందే. సుదీర్ఘ చర్చ అనంతరం నేడు లోక్ సభ ముందుకు బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లకు అనుకూలంగా 454 మంది.. వ్యతిరేకంగా ఇద్దరు ఓటేశారు. కొత్త పార్లమెంటులోని లోక్‌సభలో మొదటిగా ఆమోదం పొందిన బిల్లు ఇదే కావడం విశేషం. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈనెల 19న ప్రవేశపెట్టిన బిల్లుపై బుధవారంనాడు చర్చ చేపట్టారు. సుమారు 8 గంటల సేపు చర్చ అనంతరం దీనిపై ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా 454 మంది ఎంపీలు ఓటు వేయగా, ఇద్దరు వ్యతిరేకంగా ఓటు వేశారు.

**మాన్యువల్ పద్ధతిలో ఓటింగ్**

రాజ్యాంగ బిల్లు కావడంతో మాన్యువల్ పద్ధతిలో లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఈ ఓటింగ్‌ను నిర్వహించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగు స్లిప్పులను సభ్యులందరికీ అందజేశారు. ఓటింగ్ విధానాన్ని కూడా ఆయన వివరించారు. బిల్లుకు ఆమోదం తెలిపిన పక్షంలో ఆకుపచ్చ రజంగు కాగితంపై 'ఎస్' అని రాయాలి. వ్యతిరేకించే వారు ఎరుపు రంగు స్లిప్‌పై 'నో' అని రాయాల్సి ఉంటుంది. ఓటింగ్ అనంతరం బిల్లు లోక్‌సభ ఆమోదం పొందినట్టు సభాపతి ఓం బిర్లా ప్రకటించారు. కాగా, లోక్‌సభ ఆమోదం పొందిన ఈ బిల్లును ఈనెల 21న రాజ్యసభలో ప్రవేశపెడతారు. వెంటనే బిల్లుపై చర్చ జరిపి అదేరోజు ఓటింగ్ నిర్వహిస్తారు. ఉభయసభల ఆమోదం పొందిన వెంటనే బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపుతారు.

### మహిళా బిల్లు కల మాదే..

- ఈ బిల్లు కోసం రాజీవ్ గాంధీ ఎంతో ప్రయత్నించారు
- తెరమీదకు తీసుకొచ్చింది మేమే
- స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ తీసుకొచ్చంది హస్తం పార్టీయే
- మా వల్లే 10 లక్షల మంది మహిళలు ప్రజాప్రతినిధులయ్యారు
- పార్లమెంటులో సోనియా గాంధీ భావోద్వేగం





## నీలోఫర్ లో బాలుడి కిడ్నాప్ సుఖాంతం

చేధించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు
సీసీ ఫుటేజీల ఆధారంగా గాలింపు

**విశాలభారతి, హైదరాబాద్:**

హైదరాబాద్ నగరంలోని నీలోఫర్ హాస్పిటల్ లో బాలుడు కిడ్నాప్ సుఖాంతమైంది. టాస్క్ ఫోర్స్ పోలీసులు తీవ్రంగా శ్రమించి ఈ కేసును ఛేదించారు. నిందితులను నిజామాబాద్ లో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం బాలుడిని సురక్షితంగా తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. డిసిపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... కామారెడ్డి జిల్లా బాన్సువాడ కు చెందిన మమతకు ఇదివరకే ఇద్దరు పిల్లలు పుట్టి చనిపోయారు. దీంతో ఓ బిడ్డను ఎత్తుకెళ్లి అయిన పెంచుకోవాలని మమత, ఆమె భర్త నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే తమ కుమారుడి ఆరోగ్యం బాగోలేదంటూ

..మిగతా 2 లో

## చంద్రబాబు కస్టడీపై ఉత్కంఠ

- ఏసీబీ కోర్టులో వాడివేడిగా వాదనలు
- సిద్దార్ధ లూథ్రా, పొన్నవోలు మధ్య మాటల యుద్ధం
- ఆధారాలు లేవంటూ లూథ్రా ఆర్గ్యుమెంట్
- ఉన్నాయని గట్టిగా వాదించిన పొన్నవోలు



..మిగతా 2 లో



## హీరో నవదీప్ కు షాక్..

- డ్రగ్స్ కేసు పిటిషన్‌పై హైకోర్టు విచారణ
- 41ఏ నోటీసులు ఇచ్చి విచారించాలని నార్కోటిక్ పోలీసులకు ఆదేశం

**హైదరాబాద్,విశాలభారతి:**

మాదాపూర్ డ్రగ్స్ కేసులో హీరో నవదీప్కు తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసులో ఆయనకు 41ఏ నోటీసులు ఇచ్చి విచారణ జరపాలని నార్కోటిక్ పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. అంతకుముందు.. నవదీప్ బెయిల్ రద్దు చేయాలని కోరుతూ.. నార్కోటిక్ విభాగం పోలీసులు కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన.. డ్రగ్స్ సరఫరా చేసే రాంచందర్తో నవదీప్కు సంబంధాలున్నాయని.. దాని తాలుకు వాట్సాప్ చాటింగ్ ఆధారాలు సేకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు. సంబంధిత వాట్సాప్ చాటింగ్ ఆధారాలను హైకోర్టుకు సమర్పించిన కౌంటర్లో పొందుపరిచారు. గతంలోనూ నవదీప్‌పై డ్రగ్స్ కేసులున్నాయని తెలిపారు. మరోవైపు మాదాపూర్ డ్రగ్స్ కేసుతో నవదీప్‌కు ఎటువంటి సంబంధం లేదని, గతంలో

..మిగతా 2 లో



## దమ్ముంటే మీ సీట్లను త్యాగం చేయండి

- మంత్రి కేటీఆర్‌కు వైఎస్సార్టీపీ ప్రెసిడెంట్ షర్మిల సవాల్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

మహిళా రిజర్వేషన్ బిల్లుపై మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల ఫైర్ అయ్యారు. ఒకవేళ మహిళా రిజర్వేషన్ వల్ల తన ఎమ్మెల్యే సీటు (సిరిసిల్ల) పోయినా బాధపడనన్న కేటీఆర్ వ్యాఖ్యలకు వైఎస్ షర్మిల ట్విట్టర్ లో కౌంటర్ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లతో తన సీటు కోల్పోయినా సిద్ధమేనని చెప్పే మంత్రి కేటీఆర్.. బిల్లు అమలయ్యేదాక ఎదురు చూడటం ఎందుకని షర్మిల ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లోనే తమ సీటు త్యాగం చేసి ఒక మహిళకు ఇవ్వండని ఆమె తెలిపారు. అలా చేస్తే కేటీఆర్‌ను అడ్డుకునేదెవరని నిలదీశారు. నిజంగా మహిళల రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంటే.. డబ్బాలు కొట్టుకుంటున్నట్టు మహిళా బిల్లు బీఆర్ఎస్ పోరాట ఫలితమే అయితే.. ఈ ఎన్నికల్లోనే మహిళలకు పెద్దపీట వేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన సీట్లలో

..మిగతా 2 లో



## నా సీటు మహిళలకు పోయినా బాధపడను

మాదాపూర్‌లో ఇంటర్నేషనల్ టెక్‌పార్క్‌ను ప్రారంభించిన మంత్రి కేటీఆర్
మహిళా రిజర్వేషన్ బిల్లును సంపూర్ణంగా స్వాగతిస్తున్నట్టు వెల్లడి
రిజర్వేషన్‌లో భాగంగా తన సీటుపోయినా లెక్కచేయనని స్పష్టీకరణ

**హైదరాబాద్,విశాలభారతి:**

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇండస్ట్రీ పాలసీతో వివిధ దేశాల ఇన్వెస్టర్స్ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో క్యాపిటల్ ల్యాండ్ అంతర్జాతీయ టెక్ పార్క్ను ప్రారంభించారు. అనంతరం హైదరాబాద్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి కేటీ రామారావు మాట్లాడారు.

40% ఫార్మాసిటికల్స్ హైదరాబాదులోనే

క్యాపిటల్ ల్యాండ్ హైదరాబాదులో ఇన్వెస్ట్మెంట్ చేయడం చాలా సంతోషం. భవిష్యత్తులో మరింత ఇన్వెస్ట్మెంట్స్ పెడుతుందని ఆశిస్తున్నాను. ప్రతి సంవత్సరం 9 బిలియన్ల వ్యాక్సిన్స్ హైదరాబాద్ నుండి తయారవుతున్నాయి. హైదరాబాద్ లైఫ్ సైన్స్ హబ్గా మారుతుంది. 40% ఫార్మాసిటికల్స్ హైదరాబాదులోనే తయారవుతున్నాయి. క్యాపిటల్ ల్యాండ్ లైఫ్ సైన్స్ సెక్టార్లో కూడా ఇన్వెస్ట్మెంట్ చేయాలని కోరుతున్నాను. హైదరాబాద్‌లో టాలెంట్కు కొరత లేదు. ఇతర దేశాలతో పోలిస్తే ఇక్కడ ఖర్చు కూడా తక్కువ. క్యాపిటల్ ల్యాండ్ వాళ్లకి ప్రభుత్వం అండగా

..మిగతా 2 లో

## తెలంగాణ టెట్ ప్రిలిమినరీ కీ విడుదల

**హైదరాబాద్,విశాలభారతి:**

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష ప్రాథమిక కీ విడుదలైంది. టీఎస్ టెట్ పేపర్1, 2 'కీ'లను బుధవారం విడుదల చేసిన అధికారులు.. ఆన్‌లైన్‌లో అభ్యంతరా స్వీకరించనున్నారు. అనంతరం తుది కీతో పాటు ఫలితాలు వెల్లడించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబరు 15న జరిగిన టెట్ పేపర్1కు 2,69,557 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2,26,744 మంది(84.12 శాతం) పరీక్ష రాశారు. బీఈడీ విద్యార్థులకే అర్హత ఉన్న పేపర్2కు 2,08,498మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 91.11 శాతం మంది హాజరైన విషయం తెలిసిందే. టెట్ ఫలితాలు సెప్టెంబర్ 27న విడుదల కానున్నాయి. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియమితులు కావాలంటే టెట్‌లో క్వాలిఫై కావడం తప్పనిసరి.



## వేతన పెంపు, క్రమబద్దీకరణ చేయాలి

- రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల నిరసనలు
- తగిన గుర్తింపు లేదంటూ జిల్లా కలెక్టర్ల ముట్టడికి యత్నం
- అడ్డుకున్న పోలీసులు.. ఇరువర్గాల మధ్య తోపులాట

..మిగతా 2 లో



## త్యాగాల తెలంగాణ కేసీఆర్ చేతిలో బందీ

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- ఓటమి భయంతోనే కేసీఆర్ రెండు చోట్ల పోటీ
- ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

..మిగతా 2 లో




# మహిళా బిల్లు కల మాదే..

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించే 'నారీ శక్తి వందన్ అధినియమ్2023' బిల్లు పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన సందర్భంగా ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ బిల్లు విషయంలో బీజేపీ, కాంగ్రెస్ సహా మిగతా పార్టీలు కూడా క్రెడిట్ పొందేందుకు ప్రయత్నిస్తున్నాయి. బిల్లు బీజేపీ తీసుకొచ్చినా, ఆ కల మాత్రం కాంగ్రెస్ దేనన్నారు సోనియా గాంధీ.

**ఆ ఘనత మాదే- బీజేపీ**

మహిళా బిల్లుని ప్రవేశపెట్టిన అనంతరం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ చర్చ మొదలు పెట్టారు. మహిళా బిల్లు తీసుకొచ్చిన ఘనత బీజేపీదేనన్నారు. పార్లమెంట్ తో పాటు అసెంబ్లీల్లోనూ మహిళలకు రిజర్వేషన్లు వర్తిస్తాయని చెప్పారాయన. మహిళా రిజర్వేషన్ చట్టంతో మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. మహిళల గౌరవం పెరగడంతో పాటు వారికి సమాన అవకాశాలు వస్తాయని వివరించారు. పదిహేనేళ్ల పాటు ఈ రిజర్వేషన్లు అమలులో ఉంటాయని చెప్పారు. ఈ బిల్లుకు ఎన్డీయే ఎంపీలంతా మద్దతు తెలుపుతున్నారని అన్నారు మంత్రి మేఘవాల్.

**అది రాజీవ్ కల..**

మహిళా రిజర్వేషన్ బిల్లుని కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తోందని తెలిపారు సోనియాగాంధీ. ఇది తనకు ఉద్వేగభరిత క్షణం అని అన్నారు. ఈ బిల్లును తీసుకురావడంతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్వప్నం పూర్తిగా నెరవేరిందని చెప్పారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని రాజీవ్ గాంధీ ఆనాడు రాజ్యసభలో బిల్లు తీసుకొచ్చారని, అది 7 ఓట్ల తేడాతో వీగిపోయిందని గుర్తు చేశారు సోనియా. ఆ తర్వాత పీవీ ప్రధానిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే ఆ బిల్లును చట్టంగా మార్చిందని చెప్పారు. ఆ చట్టం కారణంగానే స్థానిక సంస్థల్లో ఇప్పటివరకు దాదాపు 15 లక్షల మంది మహిళలు ప్రాతినిధ్యం వహించగలిగారని చెప్పారు సోనియా. ప్రస్తుతం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలులోకి తీసుకురావాలని కోరారు సోనియా. ఆలస్యమైతే మహిళలకు అన్యాయం జరుగుతుందన్నారు.



# నా సీటు మహిళలకు పోయినా బాధపడను

మొదటి పేజీ తరువాయి

ఉంటుంది, మరిన్ని పెట్టుబడులు పెట్టండి. హైదరాబాద్ చాలా బ్యూటిఫుల్ నగరం, హెరిటేజ్ నగరం అన్నారు.

**మైల్ స్టోన్ బిల్లు**

ఈ రోజు పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ కోసం బిల్లు పెట్టడం జరిగింది. ఇది ఒక మంచి మైల్ స్టోన్ బిల్లు, అందుకే పాస్ కావాలని కోరుకుంటున్నాను. ఈ మహిళా బిల్లు పాసై.. అందులో నా సీటు మహిళలకు పోయినా బాధపడను. మహిళా బిల్లు అనేది చాలా కీలకం. ఆ బిల్లుకు మేం పూర్తి మద్దతు ఇస్తున్నాం. మనిషి జీవితం చాలా చిన్నది. అందులో నా వంతు పాత్ర నేను ఇప్పటికే పూర్తిచేసినట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు.

# ఎంటర్‌టైన్‌మెంట్ హబ్ గా హైదరాబాద్

- వార్నర్ బ్రదర్స్ క్యాపబులిటీ సెంటర్‌ను ప్రారంభించిన కేటీఆర్
- ఆసియాలోనే మొట్టమొదటి గ్రీన్ ఫీల్డ్ ఆఫీసు
- మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగం అభివృద్ధికి దోహదం
- తెలంగాణలో 10 లక్షలకు చేరి ఐటీ ఉద్యోగులు
- తొమ్మిదిన్నరేళ్లలో నాలుగు రెట్లు పెరిగిన ఐటీ ఎగుమతులు

**హైదరాబాద్,విశాలభారతి:** ప్రపంచ దిగ్గజ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ వార్నర్ బ్రదర్స్ డిస్కవరీకి చెందిన హైదరాబాద్ క్యాపబులిటీ సెంటర్‌ను ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు బుధవారం ప్రారంభించారు. వార్నర్ మీడియా, డిస్కవరీ సంస్థలు విలీనమై.. డిస్కవరీగా అవతరించాక ఆసియాలోనే మొట్టమొదటి గ్రీన్ ఫీల్డ్ ఆఫీసును హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక సంస్థ వార్నర్ బ్రోస్ తమ అభివృద్ధి కేంద్రం ఏర్పాటునకు హైదరాబాద్‌ను ఎంచుకోవడం గర్వంగా ఉందన్నారు. ప్రకటించిన నాలుగు నెలల్లోనే వార్నర్ బ్రదర్స్ కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగం మరింత అభివృద్ధి చెందేందుకు వార్నర్ బ్రోస్ డిస్కవరీ దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఇక్కడ 3,23,000 ఐటీ ఉద్యోగాలు మాత్రమే ఉండగా, నేడు కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులు ఎదురైనప్పటికీ సుమారు పది లక్షలకు పెరిగినట్లు మంత్రి కేటీఆర్ చెప్పారు. గడచిన తొమ్మిదిన్నరేళ్లలో తెలంగాణలో ఉద్యోగావకాశాలు మూడు రెట్లు, ఎగుమతులు నాలుగు రెట్లు పెరిగాయన్నారు. యాపిల్, అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా, సేల్స్‌ఫోర్స్, యూబర్, నోవార్టీస్ క్వాల్‌కామ్, వెల్స్ ఫోర్గో, మైక్రాన్ తదితర ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు హైదరాబాద్‌లో తమ రెండో ప్రధాన కార్యాలయాలను నెలకొల్పినట్లు మంత్రి కేటీఆర్ వివరించారు.

# నీలోఫర్ లో బాలుడి కిడ్నాప్ సుఖాంతం

మొదటి పేజీ తరువాయి

నీలోఫర్ హాస్పిటల్ లో చేరారు. అక్కడ ఎవరి బిడ్డను అయిన అతని చూసి ఎత్తుకెళ్లాలని పథకం వేశారు.


**ఆస్పత్రిలో పరిచయం పెంచుకుంటూ....**

హాస్పిటల్లో చేరిన వాళ్లతో మమత, ఆమె భర్త పరిచయాలు పెంచుకుంటూ... ఫైసల్ ఖాన్ అనే చిన్నారి మీద కన్ను వేశారు. నాలుగు రోజుల కిందట ఫైసల్ ఖాన్ తల్లి భోజనం తేవడానికి బయటకు వెళ్ళింది. ఇదే అనువైన సమయం అనుకొని బిడ్డను తీసుకొని పరారయ్యారు. ఈ కిడ్నాపింగ్ వ్యవహారంలో వీరిద్దరికీ మరో జంట సహాయం చేశారు. బిడ్డ కనిపించకపోయేసరికి ఫైసల్ ఖాన్ తల్లి ఈ విషయాన్ని హాస్పిటల్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లింది. హాస్పిటల్ సిబ్బందితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు హాస్పిటల్ లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో కిడ్నాపర్లను పట్టుకోవడం కొంతమేర పోలీసులకు కష్టతరంగా మారింది. చివరకు హాస్పిటల్ సమీపంలోనే ఉన్న సీసీ ఫుటేజీల ద్వారా కేసును ఛేదించారు. జూబ్లీహిల్స్ బస్ స్టేషన్ నుంచి నిజామాబాద్, కామారెడ్డి వైపు కిడ్నాపర్లు ప్రయాణించారు. చివరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఈ జంటను పట్టుకొని బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రుల దగ్గరికి చేర్చారు.

# చంద్రబాబు కస్టడీపై ఉత్కంఠ

**విశాలభారతి, హైదరాబాద్:**

తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ఈరోజు ఏసీబీ కోర్టు మరోసారి విచారించింది. విచారణ సందర్భంగా టీడీపీ నేతలు తీవ్ర టెన్షన్‌కు లోనయ్యారు. ఏసీబీ కోర్టు లోపల సిద్దార్థ లూథ్రా, ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మధ్య వాదనలు వాడివేడిగా జరిగాయి. చంద్రబాబును ఒకవేళ కస్టడీకి ఇస్తే తర్వాత జరిగే పరిణామాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. చంద్రబాబు తరపున లాయర్ సిద్దార్థ లూథ్రా ఏసీబీ కోర్టులో వాదనలు వినిపించారు. ''చంద్రబాబు అవినీతి చేసినట్లు ఎక్కడా ఆధారాలు లేవు. అరెస్టు ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా జరిగింది. ఎన్ ఎస్ జీ భద్రత ఉన్న వ్యక్తిని విచారణ పేరుతో ఇబ్బందులు పెట్టారు.ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును కస్టడీకి కోరుతున్నారు. చంద్రబాబుకు పోలీసు కస్టడీ అవసరం లేదు.నాలుగేళ్లుగా ఎవరినీ అరెస్టు చేసినా నిధులు దుర్వినియోగం పేరే చెబుతున్నారు. చంద్రబాబు అరెస్టు రాజకీయ కుట్రతోనే జరిగింది. ఏసీబీ విచారణలో కొత్త కోణం కోర్టు ముందు పెట్టలేక పోయారని సిద్దార్థ లూథ్రా తన వాదనలు వినిపించారు.



**చంద్రబాబును కస్టడీకి ఇవ్వాలి: ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి**

కాగా ఏసీబీ కోర్టులో ప్రభుత్వం తరపున ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. చంద్రబాబు ను కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏఏజీ పొన్నవోలు వాదనలు వినిపించారు. చంద్రబాబును అన్ని ఆధారాలతోనే అరెస్టు చేశారు. ఈ కేసుతో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ మరింత విచారించాలి.కేసులో రికవరీ కంటే కుట్ర కోణాన్ని వెలికితీయడం ముఖ్యం. చంద్రబాబును మరోసారి విచారిస్తే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. స్కిల్ డెవలప్మెంట్ కేసులో నిధులు ఎక్కడెక్కడికి వెళ్లాయో సమాచారం ఉంది. కేసులో ఇంకా పూర్తి వివరాలు రాబట్టాల్సి ఉంది'' అని ఏఏజీ సుధాకర్‌రెడ్డి ఏసీబీ కోర్టులో వాదనలు వినిపించారు



# అంగన్వాడీలపై ప్రభుత్వ వైఖరి సరికాదు

- పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు, విశాల భారతి:** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం సరికాదని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట అంగన్వాడీ సిబ్బంది చేపట్టిన నిరవధిక దీక్షలు పదోరోజుకు చేరాయి. ఈ దీక్షలకు బుధవారం ఝాన్సీ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సెంటర్ల తాళాలను పగలగొట్టి సెంటర్లను తెరవడం సరికాదన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, వచ్చిన వెంటనే అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తూనం రోజా, కాంగ్రెస్ నాయకులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, మేకల కుమార్, అంగన్వాడీ నాయకులు గండి శైలజ, సుకన్య, లలిత, శైలజ మంజుల, సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వేతన పెంపు, క్రమబద్ధీకరణ చేయాలి

**విశాలభారతి స్టేట్ బ్యూరో:**

తమ డిమాండ్లతో అంగన్‌వాడీలు నిరసనలతో హోరెత్తించారు. ఏళ్లుగా పనిచేస్తున్నా.. ప్రభుత్వ పరంగా తగిన గుర్తింపు లేదంటూ జిల్లా కలెక్టర్ల ముట్టడికి యత్నించారు. నిజామాబాద్‌లో కలెక్టరేట్ ఎదుట బైఠాయించిన అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కనీసవేతనం , బీమా సదుపాయం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలంటూ అంగన్‌వాడీలు కలెక్టరేట్‌కు భారీగా తరలివచ్చారు. ప్రధాన ద్వారం నుంచి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. ఆందోళనకారులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా.. ఇరువర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. అంగన్‌వాడీ లంతా ఎస్సై ధనశ్రీని చుట్టుముట్టి ఆమె జుట్టుపట్టి లాగడం మరింత ఉద్రిక్తతకు దారితీసింది. నాయకులను రెండో పట్టణఠాణాకు తరలించగా.. అంగన్‌వాడీలు స్టేషన్‌ను ముట్టడించేందుకు పరుగులు పెట్టారు. వీధి దుకాణంలో బెల్టును తీసి వారిని నిలువరించేందుకు డీఎస్పీ ఉమేందర్ ప్రయత్నించారు. పోలీసులతో బలప్రయోగం చేసి ఉద్యమం అణిచివేయాలని చూస్తున్నారని ఆక్షేపించారు. ఖమ్మం కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ధర్నా చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. జగిత్యాల కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు భారీగా తరలి వచ్చి నిరసన చేపట్టారు. 11 రోజులుగా సమ్మె చేస్తున్నా.. కనీసం పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు ధర్నా నిర్వహించారు. కలెక్టర్ బయటికి రావాలంటూ నినాదాలతో హోరెత్తించారు. కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హన్మకొండలోని ఏకశిలా పార్క్ నుంచి వరంగల్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తామన్నారు. సంగారెడ్డి నాలుగో వార్డులో అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టిన అధికార యంత్రాంగం.. పోషకాహార పంపిణీకి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టారు. సంగారెడ్డిలో సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న సమ్మెలో భాగంగా కలెక్టరేట్ ఎదుట అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో వేతనాలు పెంచాలంటూ మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన చేపట్టారు.

# త్యాగాల తెలంగాణ కేసీఆర్ చేతిలో బందీ

**విశాల భారతి, హైదరాబాద్:**

వందలాది మంది అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయ్యిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం శివమ్ గార్డెన్ లో జరిగిన బహుజన దండయాత్రకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చి డబ్బు,మద్యం పంచి గెలవాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే కేసీఆర్ రెండు చోట్ల పోటీ చేస్తున్నారని విమర్శించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కేసీఆర్,హరీష్ రావు వేల కోట్ల ప్రజాధనాన్ని అక్రమంగా దోచుకొని వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో 8 వేల పాఠశాలల్లో కేవలం ఒక్క టీచర్ మాత్రమే ఉన్నారన్నారు. 60 వేల పుస్తకాలు చదివిన విశ్వజ్ఞాని కేసీఆర్ విద్యా వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు.దళిత బంధు,బీసీ బంధు,మైనారిటీ బంధులతో కేసీఆర్ బహుజనుల ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారని,ఓట్ల కోసం ఎన్ని బంధులు ప్రవేశ పెట్టినా రాబోయే ఎన్నికల్లో ఓడించి కేసీఆర్ దుకాణాన్ని బంధు చేయాలని కోరారు. సూర్యాపేటలో బీసీ నేత వట్టే జానయ్య యాదవ్ ను మంత్రి జగదీష్ రెడ్డి రాజకీయంగా ఎదుర్కోలేకనే పైగా అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ చుట్టుపక్కల పేదల భూములను బలవంతంగా లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు వెంచర్లుగా మర్చారన్నారు.బుద్వేల్ లో 266 ఎకరాల పేదల అసైన్డ్ భూములను బలవంతంగా గుంజుకొని, బహిరంగ వేలం వేసి ఎకరాకు రూ.100 కోట్లకు ప్రభుత్వమే ప్రైవేటు కంపెనీలకు అమ్ముకుంటుందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 30 వేల ఎకరాల దళితుల అసైన్డ్ భూములను బలవంతంగా గుంజుకొని,పల్లె ప్రకృతి,క్రీడా మైదానాలు, వైకుంఠ దామాలకు కేటాయిస్తున్నారని అన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో రూ.100 కోట్లు ఢిల్లీకి తరలించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కవితను ఈడీ ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశించారు.జిల్లాలో మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లు పర్యటిస్తే మాత్రం బీఎస్పీ నాయకులను ముందస్తు అరెస్టు చేసి,అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. కోమటి చెరువు కేబుల్ బ్రిడ్జి ,అద్దాల మేడలు చూపిస్తూ అభివృద్ధి అంటున్నారు తప్ప పేదల నివసించే అంబేద్కర్ నగర్, కలకుంట్ల ప్రాంతాల్లో అభివృద్ధి ఎక్కడుందో చూపించాలని సవాల్ విసిరారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రంలో కాంట్రాక్ట్ ముఖ్యమంత్రి ఉంటరా అని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ అధికారంలోకి వచ్చి పదెళ్లైనా అంగన్వాడీ,ఆశ కార్యకర్తలు, సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులతో సహ కాంట్రాక్టు ఉద్యోగులందరినీ ఎందుకు పర్మినెంట్ చేయలేదని ప్రశ్నించారు.

# దమ్ముంటే మీ సీట్లను త్యాగం చేయండి

మొదటి పేజీ తరువాయి

మహిళలకు 33 శాతం తక్షణమే అమలు చేసి చూపించాలని షర్మిల సవాల్ విసిరారు. బిల్లుతో సంబంధం లేకుండా మహిళలకు సమాన అవకాశాలు కల్పించిన రాష్ట్రంగా తెలంగాణను ఆదర్శంగా నిలపండిన షర్మిల సూచించారు.

'మహిళలను దారుణంగా అవమానించిన మీరే ఈరోజు మహిళల గురించి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారు. నిరుద్యోగుల కోసం మేం దీక్షలు చేస్తే వ్రతాలంటూ ఎద్దేవా చేసింది మీరే. మహిళా మంత్రులు లేకుండా చేసింది మీరే. మహిళా కమిషన్ ఉందన్న సంగతే మర్చిపోయారు. శ్రీకాంతా చారి తల్లి ఓడిపోతే ఆమెకు ఏ పదవి ఇవ్వలేదు. మీ చెల్లి కవితమ్మ ఓడిపోతే కేసీఆర్ బిడ్డ కాబట్టి ఎమ్మెల్సీ పదవి ఇచ్చుకున్నారు. మీకున్నది మహిళలపై ప్రేమ కాదు. మీ కుటుంబంపై ప్రేమ. మీకు సామాన్య ప్రజల్ని ప్రేమించే సత్తాలేదు. మాటలతో చిత్తశుద్ధి నిరూపణ కాదు. చేతలతోనే అవుతుంది. 119 నియోజకవర్గాల్లో 63 స్థానాల్లో మహిళా ఓటర్లే ఎక్కువని ఎన్నికల సంఘం చెప్తోంది. 33 శాతం లెక్కన ఈ ఎన్నికల్లో మీరిచ్చిన 7 సీట్లతో పాటు మరో 32 సీట్లు ఇవ్వండి. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో మహిళల ఓట్లే అధికం కాబట్టి దమ్ముంటే మీ సీట్లను ఇప్పుడే త్యాగం చేయండి. అప్పుడు నమ్ముతాం మహిళా బిల్లు మీ పోరాట ఫలితమేనని. మహిళల పట్ల మీకు ఎంతో చిత్తశుద్ధి ఉందని. మీవి అవకాశవాద రాజకీయాలు కాదని, దమ్ముంటే కేటీఆర్ ఈ సవాల్ స్వీకరించాలి.' అని షర్మిల పేర్కొన్నారు.

# హీరో నవదీప్ కు షాక్..

మొదటి పేజీ తరువాయి

ఉన్న డ్రగ్స్ కేసుల్లో నిందితుడిగా లేడని నవదీప్ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. ఇరువురి వాదనలను విన్న కోర్టు 41ఏ కింద నవదీప్కు నోటీసులు ఇచ్చి విచారించాలని నార్కోటిక్ పోలీసులను ఆదేశించింది. నవదీప్‌కు 41ఏ నోటీసులు జారీ చేసి.. అతనిని పిలిచి ప్రశ్నించనున్నారు. ఇప్పటికే కీలక ఆధారాలు సేకరించిన నార్కోటిక్ విభాగం పోలీసులు.. నవదీప్ ను ప్రశ్నించి అతని నుంచి కీలక సమాచారం సేకరించాలని భావిస్తున్నారు

# ఏఐఎన్‌యూలో మెజారిటీ వాటా తీసుకున్న 'ఏషియన్ హెల్త్‌కేర్ హోల్డింగ్స్'

- సింగిల్ స్పెషాలిటీ రంగంలో కన్సాలిడేషన్

**విశాల భారతి, హైదరాబాద్:** సింగిల్ స్పెషాలిటీ హెల్త్‌కేర్ డెలివరీ ప్లాట్‌ఫాం అయిన ఏషియా హెల్త్‌కేర్ హోల్డింగ్స్ (ఏహెచ్‌హెచ్) సంస్థ.. యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాలకు దేశంలోనే అతిపెద్ద సింగిల్ స్పెషాలిటీ ఆస్పత్రి అయిన ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)లో మెజారిటీ వాటాను తీసుకుంది. ఏఐఎన్‌యూకు దేశంలోని నాలుగు ప్రధాన నగరాల్లో ఆస్పత్రులు ఉండటంతో పాటు రోబోటిక్ యూరాలజీ సర్జరీలలో ముందంజలో ఉన్న ఘనత ఉంది. ప్రైమరీ, సెకండరీ ఇన్‌ఫ్యూజన్ల ద్వారా ఏహెచ్‌హెచ్ ఈ సంస్థలో రూ.600 కోట్ల పెట్టుబడి పెడుతుంది. ఏహెచ్‌హెచ్ ఇప్పుడు యూరాలజీ, నెఫ్రాలజీ విభాగంలోకి ఈ పెట్టుబడి ద్వారా అడుగుపెట్టడంతో నాలుగో స్పెషాలిటీలోకి కూడా వచ్చినట్లయింది. తద్వారా, భారతదేశంతో పాటు ఆసియా ఉపఖండంలోనే ఏకైక అతిపెద్ద సింగిల్ స్పెషాలిటీ హెల్త్‌కేర్ డెలివరీ ప్లాట్‌ఫాం అవుతుంది. ఏహెచ్‌హెచ్ 2017లో ప్రారంభమైంది. అప్పటినుంచి ఆంకాలజీ (సీటీఎస్‌ఐ), మహిళలు, పిల్లలు (మదర్‌హుడ్ హాస్పిటల్స్), ఐవీఎఫ్, సంతాన సాఫల్యం (నోవా ఐవీఎఫ్) ఆస్పత్రులలో వాటాలు తీసుకుంది. ఇవన్నీ ఆయా రంగాల్లో నాయకత్వ స్థానాల్లో ఉన్నవే.

డాక్టర్ సి.మల్లికార్జున, డాక్టర్ పి.సి. రెడ్డిల నేతృత్వంలోని ప్రముఖ యూరాలజిస్టులు, నెఫ్రాలజిస్టులు కలిసి 2013లో ఏఐఎన్‌యూను స్థాపించారు. అప్పటినుంచి దేశంలో యూరాలజీ, నెఫ్రాలజీ క్లినికల్ స్పెషాలిటీలో ప్రముఖ ఆస్పత్రిగా ఎదిగింది. ఈ కంపెనీ ప్రస్తుతం హైదరాబాద్, విశాఖపట్నం, సిలిగురి, చెన్నై నగరాల్లో ఏడు ఆస్పత్రులు నడుపుతోంది. వీటన్నింటిలో కలిపి 500కు పైగా పడకలున్నాయి, 4 లక్షల మందికి పైగా రోగులకు చికిత్స చేసి, 50వేల ప్రొసీజర్లు పూర్తిచేసింది. రోబోటిక్ యూరాలజీ శస్త్రచికిత్సలలో ఏఐఎన్‌యూ నాయకత్వస్థానం సంపాదించింది. ఇప్పటికి ఈ టెక్నాలజీతో వెయ్యికి పైగా ఆపరేషన్లు పూర్తిచేసింది. ఇక నెఫ్రాలజీ విభాగం విషయానికొస్తే, 2 లక్షలకు పైగా డయాలసిస్‌లు, 300 మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్సలు ఇక్కడ చేశారు.

"యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాల్లో ఏఐఎన్‌యూ ఒక విభిన్నమైన సింగిల్ స్పెషాలిటీ హాస్పిటల్ చైన్. ఆయా విభాగాల్లో దశాబ్దాల అనుభవం ఉన్న వైద్యులు.. క్లినికల్ నైపుణ్యం అనే పునాదిపై దీన్ని నిర్మించారు. ఏహెచ్‌హెచ్ ప్లాట్‌ఫాంలో ఏఐఎన్‌యూ కేవలం ఒక కొత్త స్పెషాలిటీని కలపడమే కాక, దేశంలో సింగిల్ స్పెషాలిటీ వైద్యవ్యవస్థను మరింత పెంచాలన్న మా లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తోంది. యూరలాజికల్ సమస్యలు అత్యంత ఎక్కువగా ఉన్న టాప్3 దేశాల్లో భారత్ కూడా ఒకటి. ఇక్కడ మధుమేహం, రక్తపోటు అధికంగా ఉండటంతో పాటు దీర్ఘకాల మూత్రపిండాల వ్యాధి (సీకేడీ) కూడా ఎక్కువగా ఉంటోంది. దేశంలో యూరాలజీ, నెఫ్రాలజీ వైద్యసేవలకు ఉన్న డిమాండుకు, సరఫరాకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చేందుకు ఏఐఎన్‌యూ మాతో కలవడం మాకెంతో సంతోషంగా ఉంది" అని ఏషియా హెల్త్‌కేర్ హోల్డింగ్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ విశాల్ బాలి తెలిపారు.

ఏఐఎన్‌యూ తన ఆస్పత్రులన్నింటిలో యూరాలజీ సమస్యలకు అత్యాధునిక చికిత్సను అందిస్తుంది. దీని సమగ్ర సేవలలో మూత్రపిండాల్లో రాళ్లు, యూరాలజీ క్యాన్సర్లు, ప్రోస్టేట్ వ్యాధులు, పునర్నిర్మాణ యూరాలజీ శస్త్రచికిత్స, లాపరోస్కోపిక్ యూరాలజీ, ఆండ్రాలజీకి రోగనిర్ధారణ, చికిత్స ఉన్నాయి. నెఫ్రాలజీ విభాగంలో తీవ్రమైన, దీర్ఘకాలిక, తుది దశ మూత్రపిండ వ్యాధులకు (ఇఎస్ఆర్‌డీ) చికిత్సను అందిస్తారు. అలాగే మెరుగైన క్లినికల్ ఫలితాలను అందించడానికి హైఎండ్ హిమోడయాఫిల్టరేషన్ (హెచ్‌డీఎఫ్) యంత్రాలతో కూడిన అత్యాధునిక డయాలసిస్ యూనిట్ ఉంది.

"భారతీయులకు మూత్రపిండాల్లో రాళ్ల సమస్యలు, కేన్సర్ రహిత ప్రోస్టేట్ ఎన్‌లార్జిమెంట్ సమస్యలు ఎక్కువ. గత దశాబ్ద కాలంలో యూరలాజికల్ కేన్సర్లు కూడా ఎక్కువ కావడాన్ని మేం గమనించాం. ప్రోస్టేట్, బ్లాడర్ కేన్సర్లు ఎక్కువవుతున్నాయి. మా బృందం యూరలాజికల్ కేన్సర్లకే వెయ్యి రోబోటిక్ సర్జరీలు చేసింది. కేవలం భారతీయ నగరాల్లోనే కాక, 2టైర్ పట్టణాల్లోనూ రోబోటిక్ యూరాలజీ సర్జరీలను అందుబాటులోకి తెస్తున్నాం. రాబోయే సంవత్సరాల్లో యూరోఆంకాలజీ, యూరోగైనకాలజీ, పీడియాట్రిక్ యూరాలజీ కేసులు పెరిగే అవకాశాలున్నాయి. ఏహెచ్‌హెచ్ రాబోయే కాలంలో మా తదుపరి దశ వృద్ధికి సరైన భాగస్వామి అవుతుందని నమ్ముతున్నాం" అని ఏఐఎన్‌యూ చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్టు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సి. మల్లికార్జున చెప్పారు.

"భారతదేశ జనాభాలో సుమారు 10 శాతం మంది దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నారు. ప్రతి సంవత్సరం లక్షకు పైగా మూత్రపిండాల వైఫల్యం కేసులు నమోదవుతున్నాయి. ఇది భారతదేశంలోని రోగులకు నెఫ్రాలజీ చికిత్సలపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని పెంచుతోంది.




# 'బాబుతో నేను' పోస్టర్ ఆవిష్కరణ

- చంద్రబాబు విడుదల కోసం పోస్టర్ పై పార్టీ నాయకుల సంతకాలు
- సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల మద్దతు

**విశాల భారతి, హైదరాబాద్:**

తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ,ఆయనకు మద్దతుగా నిలవడం కోసం 'బాబుతో నేను' పోస్టర్ ను ఎన్టీఆర్ భవన్ వద్ద తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఎన్టీఆర్ భవన్ గేట్ ముందు పెట్టడం జరిగింది. చంద్రబాబుకు మద్దతుగా నిలిచేవారందరూ ఈ పోస్టర్ పై సంతకం చేయాలని ఆమె కోరారు. తెలుగుదేశం కార్యకర్తలేగాక,రోడ్డు వెంట వెళ్లేవారు సైతం చంద్రబాబుకు మద్దతుగా ఈ పోస్టర్ పై సంతకాలు చేయవచ్చు చంద్రబాబు జైలు నుంచి విడుదలయ్యే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజునాయక్, రాష్ట్ర పార్టీ మీడియా కోఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సాంబశివరావు , రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు షకీలా రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలంపల్లి అశోక్, నల్లగొండ పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి లీలా పద్మావతి ,ఐటీ ఉద్యోగులు, ఎన్టీఆర్ భవన్ సిబ్బంది, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు.




# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి:సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్

**చౌటుప్పల్ ,విశాలభారతి:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం మండల విస్తృత సమావేశం మండల కార్యవర్గ సభ్యులు తడక మోహన్ అధ్యక్షున నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సంక్షేమ పథకాలు రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా గ్రామసభల ద్వారా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలల్లో రాజకీయ జోక్యంతో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని అవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల నిధులు పార్టీ నిధులు కాదని ఆ నిధులు ప్రజల డబ్బులని పేర్కొన్నారు. కాబట్టి దళిత బంధు కళ్యాణ లక్ష్మి పెన్షన్లు బిసి మైనార్టీ లోన్లను నిరంతరం కొనసాగించాలని అర్హులైన పేదలను ఆ గ్రామ సభల ద్వారా గుర్తించి సంక్షేమ పథకాలు అమలులో జవాబుదారితనం ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి గడ్డం వెంకటేష్ రాగరి కిష్టయ్య పి మధు వెంకటేష్ శ్రీనివాస్ రెడ్డి రామ్ రెడ్డి అశోక్ బాలరాజు శ్రీశైలం యాదమ్మ నందీశ్వర్ యాదగిరి అంజయ్య శ్రీకాంత్ బాలనరసింహ స్వరూప పాల్గొన్నారు.

# 'ఓ మహిళా మేలుకో'



**రంగారెడ్డి,విశాలభారతి:** పార్లమెంట్ లో మహిళా బిల్లు ఆమోదం పొందడం పట్ల విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా బిల్లు కోసం సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన పోరాటం ఎంతో గొప్పదని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.అసెంబ్లీలో తీర్మానం చేయటంతో పాటు బిల్లు ఆమోదం కోసం వివిధ రకాలుగా బీఆర్ఎస్ పార్టీ చేసిన కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ప్రత్యేక పార్లమెంటు సమావేశాల సందర్భంగా సైతం బిల్లు ప్రవేశపెట్టాలని ప్రధాని మోదీకి కేసీఆర్ లేఖ రాసినట్టు తెలిపారు. ఎమ్మెల్సీ కవిత ఎంపీగా ఉన్నప్పటి నుంచి దేశ వ్యాప్తంగా అన్ని పార్టీలను ఏకం చేస్తూ చేసిన ఉద్యమం కూడా మహిళా లోకం మరిచిపోదన్నారు. ఇది యావత్ మహిళా లోకానికి దక్కిన గౌరవం అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థలతో పాటు, మార్కెట్ కమిటీల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బిల్లు ఆమోదం కోసం కృషి చేసిన కేసీఆర్ యావత్ మహిళల తరుపున సబిత ధన్యవాదాలు తెలిపారు. 33 శాతం రిజర్వేషన్ల కల్పనతో మహిళలు ఆకాశంలోనే కాదు అవకాశాల్లోనూ అగ్రభాగాన ఉండాలని కోరుకుంటున్నట్లు సబిత తెలిపారు.

# రజకుల ఉపాధికి గండి

## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

**హైదరాబాద్,విశాలభారతి:**



రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం ధోబి ఘాట్లకు, లాండ్రీ షాపులకు 250 యూనిట్ల ఉచిత పథకాన్ని వర్తింపచేయాలన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ఖండిస్తున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి వెల్లడించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయంతో తరతరాలుగా దోభి వృత్తిపై ఆధారపడి బతుకుతున్న రజకులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతారు. ఇక గల్లీ గల్లీలో వేరే వర్గానికి చెందిన వాళ్ళ లాండ్రీ షాపులు వెలుస్తాయి. ఓవైసీని సంతోష పెట్టడానికి రజకుల వృత్తిని నాశనం చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. బిసి కుల వృత్తులను ఆర్థికంగా దెబ్బతీసి అయినా సరే మజ్లిస్‌ను సంతృప్తి పరచాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యంగా ఉందని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న రజకులకు బిజెపి అండగా ఉంటుందన్నారు.

# ఎలక్ట్రిక్ బస్సుల సబ్సీడీకి చేతులెత్తేసిన కేంద్రం

- భాగ్యనగర రోడ్లపై ఎలక్ట్రిక్ బస్సులు
- ప్రపంచం అంతా ఎలక్ట్రిక్ యుగం నడుస్తున్నా, మన దేశంలో తక్కువే
- రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్




**హైదరాబాద్,విశాలభారతి:** ఎలక్ట్రిక్ బస్సులకు అప్పట్లో కేంద్రం సబ్సీడీ ఇచ్చేదని.. ప్రస్తుతం చేతులెత్తేసిందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ విషయంలో చేయూత ఇవ్వకపోవడం వల్ల రాష్ట్రం ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. హైదరాబాద్లోని గచ్చిబౌలి స్టేడియం వద్ద ఆర్టీసీ ఎండీ సజ్జన్నర్తో కలిసి మంత్రి 25 గ్రీన్ మెట్రో లగ్జరీ ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్ని ప్రారంభించారు. ఎలక్ట్రిక్ బస్సులకు సబ్సిడీ లేనందున ప్రస్తుత బస్సులకు ఒక్క కిలోమీటర్కు రూ. 61లు చెల్లించడం జరుగుతుందన్నారు. దానివల్ల ఆర్థికంగా భారమవుతుందన్నారు. ప్రపంచం అంతా ఎలక్ట్రిక్ యుగం నడుస్తున్నప్పటికీ, మన దేశంలో ఇంకా తక్కువగా ఉందన్నారు. వచ్చే తరాలకు వాయు కాలుష్యంలేని వాతావరణాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. టీఎస్ఆర్టీసీ పరిరక్షించుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సంస్థ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం శుభపరిణామని.. ఇది తన హయాంలో జరుగడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మొదటిసారిగా హైదరాబాద్లో ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెడుతున్నామని ఎండీ సజ్జన్నార్ తెలిపారు. వచ్చే ఆరు నెలల్లో ఐటీ సెక్టార్లో 470 బస్సులను తీసుకొస్తామన్నారు. బస్సుల్లో అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించామని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన ఫొటోలను తెలియజేస్తూ ట్వీటర్ ట్వీట్ చేశారు. హైదరాబాద్లో కాలుష్యనివారణకు పర్యావరణహితమైన "ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో లగ్జరీ" ఏసీ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. మొత్తం 50 గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ సర్వీసుల్లో మొదటి విడతలో 25 బస్సులను టీఎస్ఆర్టీసీ అందుబాటులోకి తీసుకువచ్చిందని వెల్లడించారు. ఈ నెల 23 నుంచి ఈ బస్సులు నగర ప్రయాణికులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటాయని అన్నారు. ప్రైవేట్కు ధీటుగా టీఎస్ఆర్టీసీ పనిచేస్తోందన్నారు. ప్రతి రోజు దాదాపు 6 వేల మంది ఏసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఈ స్ఫూర్తితోనే మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 1860 ఎలక్ట్రిక్ బస్సులను వాడకంలోకి తేవాలని సంస్థ ప్లాన్ చేసిందని వివరించారు. పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సుల్లో ప్రయాణించి..సంస్థను ఆదరించి, ప్రోత్సహించాలని కోరారు.

# పీఆర్సీ, పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## - టీఎన్జీవో అధ్యక్షుడు రాజేందర్



**హైదరాబాద్, విశాలభారతి:** నూతన పీఆర్సీ ఏర్పాటు, పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఎన్జీవో అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నాంపల్లిలోని టీఎన్జీవో భవన్‌లో ఆయన అధ్యక్షతన జరిగిన రాష్ట్రకార్యవర్గ సమావేశంలో కేంద్ర కార్యవర్గ సభ్యులు, 33 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. తమ సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఎదురుచూస్తోన్న వేతన సవరణ సంఘం ఏర్పాటు చేయాలని, అందుకనుగుణంగా మధ్యంతర భృతి మంజూరు చేయాలని కోరారు. 2004 సెప్టెంబరు 1 నుంచి నియామకమైన ఉద్యోగులు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంలో ఉన్నారని, వారందరినీ పాత పింఛను విధానంలోకి తీసుకురావాలని కోరారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వంపై ఆశతో ఉన్నారని తెలిపారు

# మనిషి మేధస్సును పీల్చి పిప్పి చేసే సైనైడ్

# 'సోషల్ మీడియా'




డీపీలో పెట్టుకున్న ఫొటోలను మార్ఫింగ్ చేసి వైరల్ చేయడంతో నల్లగొండ జిల్లాలో మృతి చెందిన ఇద్దరు యువతుల మృతిపై టెక్కులు పోతున్న టెక్నాలజీ పై చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ప్రపంచం సోషల్ మీడియాతో సోకులు పోతూ సక్కగా సర్రుమని చక చకా చెట్టా పట్టా లేసుకుని చిన్నా పెద్దా తేడా లేకుండా అందరి జీవితాల్లోకి ప్రవేశించి పిచ్చెక్కిస్తోంది. తిపోగొడుతోంది. చివరకు అది లేకుంటే తాము లేమనే స్థాయికి తెచ్చిందీ టెక్నాలజీ. నిజంగా సోషల్ మీడియా మనిషికి మనిషి నిత్యజీవితానికి భద్రత నిచ్చేదేనా? భద్రమైనదేనా ? అంటే కాదు అని చెప్పాల్సి ఉంటుంది. ఎందుకంటే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అనేది ప్రపంచ వ్యాప్తంగా కొద్దికాలంలోనే ఎన్నో వేల లక్షల యాప్ ల ద్వారా విస్తరించిన ఇంటర్నెట్, వైఫై సామ్రాజ్యపు ఒక సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునే సమాచారాన్ని తెలుసుకునే వేదికగా మారింది. అదే సమయంలో సోషల్ మీడియాలో వచ్చే ప్రతిదీ నూటికి నూరు శాతం నిజమనేది కూడా నమ్మాల్సిన సత్యం కాదు. ఆధునిక టెక్నాలజీ ప్రపంచం.. కొత్త కొత్త టెక్నికల్ హంగులతో దూసుకుపోతున్న క్రమంలో ఫేస్ బుక్, వాట్సప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రాం, ట్విట్టర్ ఇంకా ఇతరత్రా యాప్‌ల ద్వారా నేటి మానవాళి విస్తృతంగా సోషల్ మీడియాకు బానిసగా మారింది. బానిసగా మారేటట్లు ఆయా ప్రపంచ కార్పొరేట్ కంపెనీల యాజమాన్యాలు వాటిని అంతలా అభివృద్ధి చేశాయంటే అతిశయోక్తి కాదు. అదే సమయంలో సంబంధిత యాప్ ల ద్వారా సంబంధిత డేటా సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునే దానికి సంబంధించి గోప్యత విధానాన్ని పాటించడం ప్రదర్శించడం కూడా ఆ యాప్స్ చట్టబద్ధమైన అంశంగా ఉంది. కానీ ఆధునిక ప్రపంచం కొత్త కొత్త పుంతలు తొక్కుతున్న కొద్దీ మంచి కోసం వినియోగించాల్సిన వాడుకోవాల్సిన సోషల్ మీడియా కాస్త సైబర్ నేరగాళ్ల, హ్యాకర్ల బారిన పడుతూ అధికారికంగా ఉన్న బ్రాండెడ్ ఆప్ లు కూడా అప్పుడప్పుడు వాటి గోప్యతను కోల్పోయి అందులోని రహస్య సమాచారం. కాస్త సైబర్ నేరగాళ్లకు వరంగా మారుతుంది.

అరచేతిలో వైకుంఠం లాగా '21వ శతాబ్దంలో ప్రముఖ శాస్త్రవేత్త చార్లెస్ బాబేజ్' కనిపెట్టిన 'కంప్యూటర్' పుణ్యమా అని మనిషి కాగిత రహిత సేవల వైపు మళ్లాడు. అదే సమయంలో సంవత్సరాలు మారుతున్న కొద్దీ అత్యాధునిక కంప్యూటర్లు అలాగే ఇంటర్నెట్, వైఫై సేవలతో ప్రపంచ దేశాలు తమ దేశాల అవసరాలకు అనుగుణంగా సూపర్ కంప్యూటర్లను అభివృద్ధి చేస్తూ డేటాను భద్రపరుచుకుంటుంది. ఎంత భద్రపరచుకున్నా.. ఎంత చేసినా 'మంచి పక్కనే చెడు' అన్నట్లు సరికొత్త టెక్నాలజీ పుణ్యమా అని సైబర్ నేరం, సైబర్ నేరగాళ్లు అనే కొత్త నేరవ్యవస్థ పుట్టుకొచ్చింది. దానిపుణ్యమే ప్రపంచంలో ఎక్కడుంటారో తెలియదు కానీ మన వద్దఉన్న కంప్యూటర్‌లోని ఫోన్లలోని అత్యంత విలువైన డేటాను క్షణాల్లో మార్చి వేసేసత్తా ఆ నేరగాళ్ల సొంతం. అంటే టెక్నాలజీని ఎంతగా చెడుకోసం వాడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇకపోతే కంప్యూటర్లకు ముందు నుంచే అత్యంత వేగంగా 'అలెగ్జాండర్ గ్రహంబెల్' అనే శాస్త్రవేత్త కనిపెట్టిన గ్రాంఫోన్, అదే ల్యాండ్ లైన్ ఫోన్లు వాటి తర్వాత 'సెల్ ఫోన్' ను కనుగొన్న 'మార్టిన్ కూపర్' అనే శాస్త్రవేత్త పుణ్యమా అని సెల్ ఫోన్లు ప్రతి సంవత్సరం మారుతున్న కొద్దీ తమ రూపు రేఖలను మార్చుకుంటూ ప్రస్తుతం గడచిన 12 సంవత్సరాల్లోనే ప్రపంచం సెల్‌ఫోన్‌రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. అలాగే ప్రపంచ సెల్‌ఫోన్‌రంగం ప్రస్తుతం ప్రపంచాన్ని శాసిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకానొక సందర్భంలో సెల్‌ఫోన్‌మనిషి అవసరాలను తీరుస్తుంది అని అనుకున్నానే తప్పా.. ఇంతలా విజృంభిస్తుందని తాను ఊహించలేదని సాక్షాత్తు ఆ శాస్త్రవేత్తనే అన్నాడు. అంటే అతిశయోక్తి కాదు. అందులో భాగంగానే కొద్ది సంవత్సరాల క్రితం సెల్‌ఫోన్‌అనేది వ్యక్తులు తమ అవసరాల కోసం ఒకరికొకరు మాట్లాడుకోవడం కోసం వినియోగించుకునేవారు కానీ అతి తక్కువ కాలంలోనే టెక్నాలజీని మరింత అభివృద్ధి చేస్తూ సెల్ ఫోన్లు కాస్త మనిషి చేతిలో ఇమిడిపోయే చిన్నపాటి కంప్యూటర్ల లాగా మారిపోయాయి. అప్పటి నుంచి మొదలైంది నిజమైన విప్లవం. అది టెక్నాలజీ విప్లవమా? లేక సెల్ ఫోన్‌కంపెనీల ప్రపంచ కార్పోరేట్ రంగం అభివృద్ధికి సూచికనా? అనేది ఇప్పటికీ అర్థంకాని అంశమే.. ప్రపంచంలో కీప్యాడ్ ఫోన్లు, తరవాత కెమెరాఫోన్లు, ప్రస్తుతం అన్ని ఫీచర్లు అన్ని యాప్స్ కలిగిన 2, 3, 4 గ్రాములు దాటిపోయి 5జీ ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లు అత్యాధునిక టెక్నాలజీ, అత్యాధునిక హంగులతో ప్రపంచ మానవాళిని కుర్ర కారును ఉర్రూతలూగిస్తున్నాయి. ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్ ఉండడం సర్వసాధారణమైపోయింది. ఆండ్రాయిడ్ ఫోన్ లేనివారిని వింత మనుషుల్లాగా చూస్తారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అందులో భాగంగానే ఒకప్పుడు ఏదైనా అవసరం పడితే ఇంటర్నెట్ సెంటర్ కు లేదా ఫ్రెండ్స్ వద్ద ఉన్న కంప్యూటర్ లో ఈ మెయిల్ ద్వారా పంపించాల్సిన మెసేజ్ లు కానీ ఇతరత్రా అవసరాలు తీర్చుకునే వారు. కానీ ప్రస్తుతం సెల్ ఫోన్ల వాడకం ఎంతలా అభివృద్ధి చెందిందంటే మనిషి లేడు అంటే అతిశయోక్తి కాదు ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు దానితోనే దానిలోనే అన్ని పనులు అన్నట్లుగా మారింది వ్యవస్థ. అందులో భాగంగానే మనిషి తన అవసరానికి మించి తన పర్సనల్ డాటాను అలాగే తన ఫ్యామిలీకి సంబంధించిన ఫోటోలను ఇంకా ఇతరత్రా రహస్య సమాచారాన్ని సెల్ ఫోన్లలో భద్రపరుచుకుంటున్నాడు. అలాగే నేటి యువత సినీ మాయమత్తులో పడి సెల్‌ఫోన్ ల ద్వారా సెల్ఫీలు దిగడం అలాగే వాటిని అవసరమైన ఫ్రెండ్స్ కు షేర్ చేయడం వివిధ రకాల యాప్‌లలో వాటిని డెవలప్ చేసి వారి వారి మిత్రులకు సహచరులకు పంపుతుంటారు. అదే సమయంలో చట్టబద్ధమైన యాప్స్ లో డీపీలుగా తమ ఫోటోలను పెట్టుకుంటుంటారు. అలా పెట్టుకోవడం అలాగే ఫ్యామిలీకి సంబంధించిన పర్సనల్ ఫోటోలను ఎటువంటి సెక్యూరిటీ లేకుండా ఇతరులకు షేర్ చేయడం లాంటివి చేయడం ద్వారా మనకు తెలియకుండానే వారి వారి సెల్ ఫోన్‌లోని ఫోటోలు, డేటా మొత్తం చోరీ అవుతుంది అనేది వారు తెలుసుకునే లేపే సైబర్ మాఫియా మోసగాళ్లు నేరగాళ్లు మొత్తం డేటాను చోరీ చేసేస్తారు. అలా చోరీ చేసిన దాంట్లో వారికి కావాల్సిన ఫోటోలను అనేక రకాలుగా మార్ఫింగ్ చేసి అశ్లీలంగా చిత్రీకరించి వివిధ చట్ట బద్ధతలేని యాప్‌లలో అప్‌లోడ్‌చేయడం లేదా వారి వారి సంబంధిత ఫోన్ నెంబర్లను తెలుసుకొని వారిని బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా ఈజీ వే లో డబ్బును సంపాదించే మార్గాన్ని అనుసరించడం ద్వారా సైబర్ నేరగాళ్ల వికృత చేష్టలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దీనివల్ల ఎంతోమంది ఆడపడుచులు అభం శుభం తెలియని అమ్మాయిలు అటు ఇంట్లో చెప్పుకోలేక, బయట పోలీసులకు సమాచారాన్ని ఇవ్వలేక ఇస్తే ఇంటిపరువు పోతుందనే భయంతో సర్వం కోల్పోయామనే భావనతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో ఇలాంటి ఆత్మహత్యలు నిత్యం ఎక్కడో ఒకచోట జరుగుతుండటం కామన్‌గా మారింది. సైబర్ నేరగాళ్లను పట్టుకోవడం కూడా పోలీసు వ్యవస్థకు పెద్ద సవాల్‌గా మారింది.

**వాట్సాప్‌లాంటి అతిపెద్ద సర్కులేషన్ కలిగిన యాప్‌లలో డీపీలుగా తమ పర్సనల్ ఫోటోలు పెట్టుకోవడం లాంటివి చేయడం ద్వారావాటిని అదునుగా చేసుకొని కొందరు ఆకతాయిలు 'నల్గొండ జిల్లాకు చెందిన ఇద్దరు కాలేజీ అమ్మాయిల ఫోటోలను మార్ఫింగ్ చేసి" అందరికీ షేర్ చేయడంతో అవి కాస్త వైరల్ గా మారడంతో వారు తీవ్ర మనస్థాపానికి గురై కూల్ డ్రింక్ లో పురుగుల మందు కలుపుకొని తాగి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందడం నిజంగా నేటి టెక్నాలజీ సమాజంలో ఎంతో విషాదకరం. ఇప్పటికైనా ప్రతికుటుంబం, సోషల్ మీడియాలో వచ్చే వార్తలను అలాగే వారు వాడే వివిధ యాప్‌లలో తమ తమ పర్సనల్ ఫోటోలను వేరే చోట్ల ఉన్న బంధువులకు, మిత్రులకు పంపించే సమయంలో అత్యంత జాగ్రత్త వహించడం ఎంతో ముఖ్యం.. అలాగే సెల్‌ఫోన్లు వచ్చే గుర్తు తెలియని అంతర్జాతీయ ఫోన్ నెంబర్లు, అనేక రకాలైన లింకులు వంటి వాటిపట్ల అత్యంత అలర్ట్‌గా ఉండడం , ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగించే వారికి అలాగే కుటుంబంలో వాడే ప్రతి ఒక్కరికి చెప్పడం అవగాహన కల్పించడం మనల్ని మనం కాపాడుకునే ముఖ్యమైన విధి. కొసమెరుపు ఏమిటంటే ప్రపంచ సెల్ ఫోన్ల వినియోగంలో అన్ని రకాలైన సెల్ ఫోన్లను వాడుతున్న ప్రపంచ దేశాలలో భారతదేశం రెండవ స్థానంలో ఉందంటే సెల్‌ఫోన్ల వాడకంలో మనం ఎంత అభివృద్ధి చెందామో తెలుస్తుంది. ప్రపంచ అక్షరాస్యత ర్యాంకింగ్స్ లో మాత్రం 94వ ర్యాంక్, అంతకుమించి ఎంతోదూరంలో ఉన్నామనేది భారతదేశం నేటికీ అభివృద్ధి చెందుతూ ఉన్న దేశంగానే ఉంటుంది అనడానికి నిదర్శనం. 'సెల్ ఫోను -సోషల్ మీడియాను మిక్కిలి అవసరం మేరకే వాడుకుందాం' అవసరం తీరాక పక్కన పడేసి ఎంతోవిలువైన పుస్తకాలు, పేపర్లు వంటి వాటితో స్నేహం చేయడం వాటితో వ్యాపకాన్ని పెంపొందించుకోవడం వంటివి చేయడం ఉత్తమమైన లక్షణం.**

**సీహెచ్ భిక్షపతి,**
జర్నలిస్ట్,కాలమిస్ట్,
సోషల్ ఆక్టివిస్ట్



# కాంగ్రెస్ తుఫానులో బీఆర్ఎస్ కొట్టుకపోవడం ఖాయం

- మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనం
- వచ్చే ఎన్నికల్లో అడ్రస్ గల్లంతవుతుందనే దిగజారుడు మాటలు

**పినపాక, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ మంత్రులు, నాయకుల మాటలు తమ స్థాయిని దిగజార్చుకొని మాట్లాడుతున్నారని జాతీయ హోదా రాని పార్టీకి కొత్త పేరును పార్టీ అధ్యక్షుడు ప్రకటించుకుని లేనిపోని హడావుడి చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాథం అన్నారు.ఈ మేరకు బయ్యారం క్రాస్ రోడ్డు నందుగల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జాతీయస్థాయి పార్టీని విమర్శిస్తే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందనే భ్రమలో బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారని, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం తమ పాలన ఎలా కొనసాగిస్తుందో ప్రజలు గమనిస్తారని అంతేగాని అవినీతిలో కూరుకుపోతున్న బి.ఆర్.ఎస్ లాంటి పాలన కాంగ్రెస్ పార్టీకి చేతకాదని అన్నారు. గతంలో పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గడ్డపై ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం ఎటువంటి పథకాలు తీసుకువచ్చిందో ప్రజలు గమనించారని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాథం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు నెలలకొక ముఖ్యమంత్రి మారుతాడంటూ హరీష్ రావు చేసిన వ్యాఖ్యల పట్ల మండిపడ్డారు.తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి కార్యక్రమం చూసి హరీష్ రావు భరించలేకపోతున్నారని, అందుకే నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని అన్నారు. ముందుగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని , మంత్రి హరీష్ రావు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. మరో మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కెసిఆర్ ప్రభుత్వం చేసిన అవినీతిని పూర్తిస్థాయిలో వెలికి తీస్తామన్నారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు గీద సాయిబాబు, తాళ్లూరి కాంతారావు, మాటూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# బీజేపీ కురవి మండలాధ్యక్షుడిగా భద్ర సేన గౌడ్

**మహబుబాబాద్ / కురవి, విశాల భారతి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలానికి బిజెపి నూతన అధ్యక్షుడు తట్టుపల్లి గ్రామానికి చెందిన బుడిగ భద్రసేన గౌడ్ ను నియమించారు. బుడిగా భద్రసేన గౌడ్ గతంలో కూడా కురవి మండలానికి అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారని ప్రస్తుతం మళ్ళీ బిజెపి మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బుడిగ భద్ర సేనగౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను అధ్యక్షునిగా నియమించిన మహబూబాద్ జిల్లా అధ్యక్షులు మద్దిరాజు రామచంద్ర రావు, గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్, మాజీ జిల్లా అధ్యక్షులు యాప సీతయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి రాజవర్ధన్ రెడ్డి, రాచకొండ కొమురయ్య, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొనతం పెంటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభు వెంకటేశ్వర్లు, మానుకోట పార్లమెంట్ కో కన్వీనర్ సింగారం సతీష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలను, కార్యకర్తలను కలుపుకొని పోలింగ్ బూత్ స్థాయిలో విస్తరించే విధంగా నా వంతు కృషిని చేస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# బీజేపీ బలోపేతానికి కృషి చేస్తా


– మీర్జా షకీల్ అలి బేగ్



**నడిగూడెం, విశాలభారతి :** పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని సూర్యాపేట, వరంగల్ జిల్లాలకు మైనార్టీ మోర్చా ఇంచార్జ్ గా నియమితులైన మీర్జా షకీల్ అలీ బేగ్ అన్నారు. తెలంగాణ బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న నాకు సూర్యాపేట, వరంగల్ జిల్లాలకు మైనార్టీ మోర్చా ఇన్చార్జిగా నియమించిన రాష్ట్ర బిజెపి అద్యక్షులు, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు అఫ్సర్ పాషా లకు కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో అన్నపు బాధ్యతలు అప్పగించడం పట్ల మరింత బాధ్యతతో పార్టీ కొరకు పని చేస్తానని తెలిపారు.అనునిత్యం నన్ను ప్రోత్సహిస్తూ స్ఫూర్తి నిచ్చే రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి జాతీయ నాయకులు కళ్లెం బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ గంట ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు వేయమని ఆందోళన చేస్తే అక్రమ కేసులు పెట్టారు!

**శాలిగౌరారం, విశాలభారతి:** శాలిగౌరారం మండలం ఇటుకల పహాడ్ గ్రామానికి ,మాధవరం నుంచి వచ్చే ఆ రహదారి గుంతలమయం కావడంతో ప్రయాణం ఇబ్బందిగా ఉందని ,రోడ్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ గ్రామ సర్పంచ్ అల్లి సైదులు ఆధ్వర్యంలో మాధవరం వద్ద రహదారిపై రాస్తారోకో గత సంవత్సరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇటుకల పహాడ్ గ్రామం నుంచి మూసీలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల అండదండలతో ఇసుక అక్రమ రవాణా చేయడంతో లారీలు తిరిగి రోడ్లు అధ్వాన్నంగా తయారు అయ్యాయి. గత సంవత్సరం 11 ఏప్రిల్ 2022 న రోడ్డు కోసం పెద్ద ఎత్తున ధర్నా చేసిన సంగతి తెలిసిందే. ఈ ధర్నా చేసినందుకు సర్పంచ్‌తో పాటు 12 మంది గ్రామస్తుల మీద కేసులు పెట్టారు.ఈ కేసుకు ఈ నెల 22 సెప్టెంబర్ 2023 న శుక్రవారం కోర్టుకు హాజరుకావాలని నోటీసులు పంపించారు. కేసులో అర్ధరాత్రి సర్పంచ్ ని అరెస్టు చేయడమే కాకుండా, కేసులు పెట్టడం అమానుషం అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.


CHARGE SHEET

# కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి సోనియమ్మకు కృతజ్ఞత చాటుకుంటాం







**హైదరాబాద్,విశాల భారతి:**

సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీముల కు కృతజ్ఞతగా టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు అంబేద్కర్ చౌరస్తాలో సోనియమ్మకు పాలాభిషేకం నిర్వహించిన మహిళా కాంగ్రెస్ నేతలు,తెలంగాణ రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని పార్టీ ప్రజా ప్రతినిధుల వెల్లడి. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రాంతంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ గారు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డు స్కీములను తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం ముఖ్యంగా మహిళలోకం హర్షం వ్యక్తం చేస్తున్నారని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుండమోని జయమ్మ ముదిరాజ్ తెలపడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు.. ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ కొత్త హార్దిక ప్రవీణ్ గౌడ్.. తుర్కయంజల్ మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి.. వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్..అబ్దుల్లాపూర్మెట్ ఎంపిపి బుర్ర రేఖ మహేందర్ గౌడ్.. తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్.. బ్లాక్ అధ్యక్షురాలు సుబ్బురు మల్లికా పాండు.. స్థానిక కౌన్సిలర్ ఆకుల మమతా ఆనంద్ పాల్గొని మాట్లాడడం జరిగింది. బుధవారం మధ్యాహ్నం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియమ్మ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించి ఆమె కలలు కన్నా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలపడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ క్రింది గ్యారెంటీ స్కీములను అమలు చేస్తామని తెలుపడం జరిగింది.

**కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇస్తున్న 6 గ్యారెంటీ హామీ పథకాలు**

1) మహాలక్ష్మి పథకం:కుటుంబంలో మహిళకు నెలకు 2500 రూపాయల నగదు, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్.

2) రైతు భరోసా పథకం: ఎకరాకు 15 వేల రూపాయల పెట్టుబడి ఆర్థిక సహాయం, వరి పంటకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, వ్యవసాయ కూలీలకు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం.

3) గృహ జ్యోతి పథకం:గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు.

4) ఇందిరమ్మ ఇంటి పథకం: ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం.

5) యువ వికాస పథకం:విద్యార్థులకు ఐదు లక్షలతో విద్య భరోసా కార్డు.

6) చేయూత పెన్షన్:ఆసరా పెన్షన్ 4000 రూపాయలకు పెంపు.

ఈ కార్యక్రమంలో యాచారం మండలం మాజీ అధ్యక్షురాలు జ్యోతి శ్రీనివాస్ నాయక్.. మాధవి.. మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు శిల్ప.. రత్నకుమారి.. మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు సంతోష..జ్యోతి.. ఉమా.. సంతోష.. లక్ష్మి.. జ్యోతి.. భాను.. ప్రసన్న.. ఐలమ్మ.. యాదమ్మ... సంతోష.. అండాలు.. అమృత.. సుకన్య... నాగమణి..తదితరులు పాల్గొన్నారు.



# గణేశుడికి తుంగతుర్తి ఎంపీపీ ప్రత్యేక పూజలు

- వినాయకుని దేశంలో 108 నామాలతో వర్ణించడం విశేషం
- పూజలలో ప్రథమ పూజలకుగ్రహీత గణేశుడు

**తుంగతుర్తి, విశాల భారతి:** సకల గణాల అధిపతిగణనాథుడైన గణేశుడికి తుంగతుర్తి పట్టణంలోని సాయి గణేష్ శారద నగర్ లో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుడికి ఎంపీపీ గుండాగాని కవిత రాములు గౌడ్ సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కవిత రాములు గౌడ్ మాట్లాడుతూ ఋగ్వేద కాలం నుండి దేవతలలో ప్రాథముడు, జ్యేష్ఠుడు ఐన గణపతిని అన్ని సందర్భంలోనూ పూజించడమే కాకుండా దేవతలందరూ త్రిమూర్తులతో సహా పూజించే వారు అని పురాణం చెబుతున్నాయి. పార్వతీ పరమేశ్వరుని పుత్రుడు వినాయకుడు, గణేశుడు,గణపతి విఘ్నేశ్వరుడు పేర్లతో హిందూ దేవుళ్లలో బాగా ప్రసిద్ధి మరియు భారతదేశంలో 108 నామాలతో ఆరాధించబడే దేవుడు అని అన్నారు. వినాయకుడు విఙ్ఞానం తొలగించే శాస్త్రాలకు అధిపతిగా,బుద్ధికి జ్ఞానానికి,ఆరాధ్యుడుగా, పూజలో ప్రథమ పూజ, గణపతి పూజలు నిర్వహిస్తూ ఉంటారు అని అన్నారు. తుంగతుర్తి సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు నల్లు రామచంద్ర రెడ్డి, శ్రీ పట్టాభి సీతారామ ఆలయం కమిటీ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ గౌడ్ ఎల్లబోయిన బిక్షం, గుండగాని ఉపేందర్,సాయి గణేష్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.



# అరు స్కీమ్‌లతో అభయ 'హస్తం'

- ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి
- అస్సాం పీసీసీ ప్రెసిడెంట్ భూపెన్ కుమార్

**కురవి, విశాల భారతి :** తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం" సోనియా గాంధీ విజయోత్సవ సభ లో ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డుల పథకాల ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అస్సాం పిసిసి అధ్యక్షులు భూపెన్ కుమార్ బోర, కార్యకర్తలకు సూచించారు. తుక్కుగూడ విజయభేరి సభలో తెలంగాణ ప్రజలకు సోనియాగాంధీ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అభయహస్తం ఆరు గ్యారంటీ కార్డుల విజయోత్సవ ర్యాలీ టిఫిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ బాధ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో కురవి మండలం బలపాల లింగ్యాతండ గ్రామములో నిర్వహించారు. ఈ సందర్భంగా డీజే పాటలకు గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బిందెలను నెత్తిన పెట్టుకొని నృత్యాలతో భారీ ర్యాలీతో ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీ కార్డుల గురించి ప్రజలకు వివరించారు అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి భూపెన్ కుమార్ బోర మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ కార్డుల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రెసిడెంట్ భరత్ చంద్ర రెడ్డి, మాజీ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ మెరుగు సత్యనారాయణ జిల్లా సీనియర్ నాయకులు కొండపల్లి రఘురాం రెడ్డి జిల్లా ఎస్టీసెలు ఉపాధ్యక్షుడు గుగులోత్ లాలూ నాయక్ కురవి మండల బాధ్యులు వద్దుల మహేందర్ రెడ్డి డోర్నకల్ మండల అధ్యక్షులు డిఎస్ జగదీష్ మరిపెడ బాధ్యులు కోటా వెంకటరెడ్డి చిన్న గూడూరు మండల అధ్యక్షులు గుగులోత్ బిక్కు నాయక్ దంతాలపల్లి మండల బాధ్యులు భరత్ బాబు నరసింహులపేట మండల బాధ్యులు చంద్రారెడ్డి సిరోల్ మండల బాధ్యులు బద్రు నాయక్ నాయకులు మాలోత్ రాజ్ పుత్ శ్యామల శ్రీనివాస్ ఎడ్ల వెంకన్న బాదె వీరభద్రం, తార చంద్, అనిల్,ఉపేందర్ గౌడ్, పడితి, యువత, మహిళలు, నెహ్రూ నాయక్ అభిమానులు,కార్యకర్తలు, తటితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వర ఆలయంలో 22న బహిరంగ వేలం

**పాలకుర్తి, విశాల భారతి:** పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ఈనెల 22న ఉదయం 11గంటలకు కొబ్బరి కాయలు పూజా సామగ్రి అభిషేకం వాహన పూజ సామగ్రి మినహాయించి తల నీలాలు కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ బి లక్ష్మీ ప్రసన్న ఒక ప్రకటనలతో తెలిపారు. పాల్గొనేవారు ఈనెల 21న సాయంత్రం 5 గంటలకు కార్యాలయంలో రూ.1000 చెల్లించి షెడ్యూల్ పొందాలని కోరారు.





# అభివృద్ధి, నైపుణ్యాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ

డా. జల్లా సత్యనారాయణ

**గరిడేపల్లి, విశాల భారతి :** అభివృద్ధి నైపుణ్యాల ద్వారా గ్రామీణ మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం పెంపొందించుకోవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ రాజేంద్రనగర్ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫ్పైర్స్ డా,జల్లా సత్యనారాయణ అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సామాజిక విజ్ఞాన కళాశాల సైఫాబాద్,హైదరాబాద్ కి చెందిన డిగ్రీ బిఎస్సి విద్యార్థినిల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం,రాజేంద్రనగర్ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫ్పైర్స్ డా,జల్లా సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రదర్శనను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కోర్సు ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయి అన్నారు.సామాజిక డిగ్రీ కోర్సు ముందు కేవలం విద్యార్థినులకు మాత్రమే ఉండేది కానీ ఇప్పుడు విద్యార్థులు అందరూ కూడా చేయోచన్నరు.వ్యవస్థాపకత అభివృద్ధి నైపుణ్యాల ద్వారా గ్రామ మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యంతో ఉండి, మహిళలలు స్థిరమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రాం ఇంచార్జ కోఆర్డినేటర్ బి లవకుమార్, డాక్టర్ విజయలక్ష్మి,ధూపాడ్ సర్పంచ్ బిట్టు నాగేశ్వర రావు, సీపీడీవో మల్లీశ్వరి, పీజేటీఎస్ఏయూ శాస్త్రవేత్తలు డా,,లక్ష్మి చల్ల, డా,,కే శ్వేత, డా శ్రీదేవి, డా అఫిఫా జహన్,రావే కోఆర్డినేటర్, కేవీకే శాస్త్రవేత్తలు యన్ సుగంధి, ఏ కిరణ్,డి ఆదర్శ్, సీహెచ్ నరేశ్, డి నరేశ్, మహిళా రైతులు మరియు బి.యస్సీ డిగ్రీ కోర్సు విద్యార్థినులు రజిత, శిల్ప,శ్వేత,శ్రావణి 30 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.



# యువత ఉపాధి కోసం ఏఐవైఎఫ్ నిరంతర పోరాటం

**జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను**

**గరిడేపల్లి, విశాల భారతి :** అందరికీ విద్య,వైద్యం ,ఉపాధి అవకాశాల కోసం నిరంతరం పోరాటంచేసేది ఒక్క ఏవైఐఎఫ్ మాత్రమే అని జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణంలో అక్టోబర్ 03 న జరగబోయే అఖిల భారత యువజన సమాఖ్య ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని యువతకు పిలుపునిచ్చారు.1959 మే 03 న అఖిల భారత యువజన సమాఖ్య ఆవిర్భవించిందని, ఆనాటి నుండి నేటి వరకు అందరికి విద్య,వైద్యం,ఉపాధి అవకాశాల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని అన్నారు.ఈనాటి పాలకవర్గాలు అధికారం కోసం యువతకు చేసిన వాగ్దానాలను మరచి, నిరుద్యోగులను రోడ్డున పడేశారని,సరైన ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంలోను చెప్పిన మాటలు మరిచి యువతను చెడు వ్యసనాలకు బానిసలుగా మారుస్తున్నారని అన్నారు.కనీసం నిరుద్యోగ భృతి విషయంలో ఇప్పటికీ స్పష్టమైన హామీని ఇవ్వలేక కాలం వెళ్ళ బుచ్చుతున్నారని, నేటి యువత ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకై నిరంతర పోరాటాలు కొనసాగించాలని, అక్టోబర్ 3న నేరేడుచర్ల లో జరిగే జిల్లా మహాసభకు వివిధ మండలాల నుంచి అనేక మంది యువతీ యువకులు కదిలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఫ్ నాయకులు పంగ సైదులు,ఎస్.కె హలీం ,మెండే లింగరాజు,నందిపాటి సతీష్,ఈద,మధు,మెండే నవీన్,బత్తిని,ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మరి సంఘం భవనానికి భూమి పూజ..

**భువనగిరి టౌన్, విశాల భారతి :** భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామంలోని కుమ్మరి సంఘం భవనానికి గ్రామ సర్పంచ్ బొమ్మారపు సురేశ్, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, జడ్పీటీసీ మల్లయ్య, బీఆర్ఎస్‌ప్రెసిడెంట్ జనగాం పాండు, ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ వార్డు సభ్యులు, నాయకులు వరిగంటి నాగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు







# ఆర్టీసీ బస్సు బోల్తా..ఇద్దరు ప్రయాణికుల దుర్మరణం

- పదిమందికి తీవ్ర గాయాలు

**అడ్డగూడూరు, విశాల భారతి :** ఆర్టీసీ బస్సు బోల్తా ఇద్దరు ప్రయాణికులు చనిపోయిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలో బొడ్డుగూడెం కాంచనపల్లి శివారులో బుధవారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. తొర్రూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నెంబర్ తొర్రూరు నుంచి హైదరాబాదుకు బయలుదేరింది. బొడ్డుగూడెం శివారు దాటగానే ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి అదుపు తప్పి పల్టీ కొట్టింది. దాదాపు బస్సులో 33 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని స్థానికులు తెలిపారు. ప్రయాణికులంతా ఆ క్షణంలో ఉక్కిరి బిక్కిరి అయి ఏం జరిగిందో అని అయోమయానికి గురయ్యారు. అడ్డగూడూరు మండలం చిన్న పడిశాల గ్రామానికి చెందిన చుక్క యాకమ్మ (50) అనే మహిళ తో పాటు బీబీ నగర్ చెందిన కొండ రాములు (58) అనే వ్యక్తి స్పాట్‌లోనే చనిపోయారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుల్లో పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి . వారిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. చనిపోయిన ఇద్దరి మృతదేహాలను పోస్ట్ మార్టమ్‌కోసం రామన్నపేట ఏరియా హాస్పిటల్ కి తరలించారు.



# వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

**సైదాపూర్, విశాల భారతి:** సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న బోజన వంట కార్మికుల కార్యదర్శి దొనికేన లావణ్య మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకంలో కార్మికులుగా పని చేస్తున్న మాకు కొత్తగా పెరిగిన జీతాలు ఇవ్వడంతో పాటు పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులు, వేతనాలు, కోడిగుడ్ల బిల్లులు చెల్లించాలన్నారు. బిల్లులు పెండింగ్‌లో ఉండడం వల్ల వంట చేయలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఆర్థిక భారం కారణంగా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సకాలంలో సమస్యను పరిష్కరించాలని, లేని పక్షంలో వంట పనులను నిలిపివేయాల్సి ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మమత, బలవ్వ, షాజన్, సరిత తదితరులు పాల్గొన్నారు.




# పేదల విద్యాభివృద్ధికి కృషి చేయాలి

- లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి

**తొర్రూరు, విశాల భారతి:** ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద బిడ్డల విద్యాభివృద్ధికి కృషి చేయాలని లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో నాంచారి మడూరు లోని జయంతి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. సూరం భాస్కర్ రెడ్డి తండ్రి నర్సిరెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా నాగవాణి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, వారి ప్రతిభకు సాన పెడితే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు స్వచ్ఛంద సంస్థలు స్థానికులు చేయూత అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమంతో పాఠశాలల రూపురేఖలు మార్చిందని గుర్తు చేశారు. ముందు ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లో పేద విద్యార్థులకు విద్యనందడం గర్వకారణమని తెలిపారు. సేవా తరుణి ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాతరుణి అధ్యక్షురాలు వజినెపల్లి శైలజ, ప్రతినిధులు వాణి, శ్రీదేవి, మానస , శ్రీనివాస్, హెచ్‌ఎం రఘునందన్ రావు, ఇన్చార్జ్ హెచ్ఎం వీరస్వామి, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, ఏకాంబరం, ఉపేందర్, శ్రీదేవి, అనుపమ తదితరులు పాల్గొన్నారు.





# సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో మహిళలకు మహర్దశ

- స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ల ఘనత కేసీఆర్ దే
- కుట్టు మిషన్ల శిక్షణలో మహిళలకు ఉపాధి అవకాశాలు
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు, విశాల భారతి :** సీఎం కేసీఆర్ పాలన లోనే మహిళలకు మహర్దశ వచ్చింది, మహిళల సాధికారత కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూరు పట్టణ కేంద్రంలో ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో ఆ ట్రస్టు చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు అధ్యక్షతన మందస్తుగా ఘనంగా మహిళా దినోత్సవం జరిగింది. హాజరైన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధితోనే దేశ ప్రగతి, పురోగతి జరుగుతుంది. దేశలో ఎక్కడా లేని విధంగా డ్వాక్రా సంఘాల బలోపేతం మన రాష్ట్రంలోనే జరిగింది. స్త్రీ నిధి ద్వారా 18వేల కోట్ల రుణాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8వ తేదీన తొర్రూరుకు వస్తున్న మంత్రి, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేతుల మీదుగా కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 500 మందికి కుట్టు మిషన్లు, సర్టిఫికేట్ల పంపిణీ చేస్తామన్నారు. అలాగే తనను ఇంతగా ఆదరించి, గెలిపిస్తూ వస్తున్న, నియోజకవర్గంలో మహిళలను కాపాడుకునే బాధ్యత నాదేనని మంత్రి అన్నారు. మహిళలకు అసలైన ఆత్మ బంధువు సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలోనే కాదు, అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణలో మహిళలకు స్థానిక సంస్థల్లో, మార్కెట్ కమిటీల్లో 50% రిజర్వేషన్లు కల్పించారు. అనేక అవకాశాలు కల్పిస్తూ మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఇందుకు ప్రతిగా మహిళలతో పాటు మనమంతా కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుకోవాలే అన్నారు. 2014 సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తూ వివిధ రంగాల్లో రాణించిన మహిళలను సత్కరిస్తున్నదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా...మన రాష్ట్రంలో కుట్టు శిక్షణ చేపట్టినం అన్నారు. వీటితో పాటు దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళల భద్రతకు షీటీమ్స్, ఒంటరి, వృద్ధ, వితంతు, బీడి కార్మిక, బోధకాలు, నేత, గీత మహిళలకు పెన్షన్లు ఇస్తూ వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నాం అన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ ద్వారా పేద ఆడపిల్ల పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకుండా మేనమామగా సీఎం కేసీఆర్ ఆదుకుంటున్నారు. ఏడాదికి 18,000 కోట్ల రూపాయల స్త్రీ నిధి రుణాలు అందచేస్తున్నాం అన్నారు. ఎర్రబెల్లి ట్రస్టు చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ.. మహిళలకు మందస్తుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.. మహిళలు చదువులతోపాటు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల మీద దృష్టి పెట్టాలన్నారు. మనకు సేవ చేస్తున్న సీఎం కేసీఆర్ కి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి అండగానిలవాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డులు ఇంటింటికీ పంపిణీ

- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని మద్ది శ్రీనివాస్‌రెడ్డి పిలుపు



**తిరుమలాయపాలెం, విశాల భారతి:** పాలేరు నియోజకవర్గం.. తిరుమలాయపాలెం మండలంలోని తిప్పారెడ్డిగూడెం , అజ్మీర తండా, పాతర్లపాడు గ్రామాల్లో 'గడప గడపకు కాంగ్రెస్ పార్టీ' ప్రోగ్రాంలో భాగంగా ఆరు స్కీమ్స్‌గ్యారెంటీ కార్డులను టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.మద్ది శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ వివిధ డిక్లరేషన్లతో కూడిన కరపత్రాలను, గ్యారంటీ కార్డులను ఆయా గ్రామాల పెద్దలతో ప్రారంభించారు. అనంతరం గ్రామాలలోని మహిళలకు కాంగ్రెస్ పార్టీ అందజేసిన గ్యారంటీ కార్డులను స్వయంగా నింపి, మహిళలకు అంద జేశారు. ఈ సందర్భంగా మద్ది శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అందరూ వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాల్సిన బాధ్యత ఉందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపల గ్యారెంటీ కార్డులోని ఆరు అంశాలను తప్పనిసరిగా అమలు చేస్తుందని అన్నారు. 2014లో తెలంగాణ సెంటిమెంటు తో అధికారంలోకి వచ్చిన కేసీఆర్, ప్రజల యొక్క క్షేమాలను గాలికి వదిలేసి, తన కుటుంబం, బీ ఆర్ఎస్ కార్యకర్తల జేబులు నింపే కార్యక్రమాలు చేస్తూ, ప్రజలను నట్టేట ముంచారని అన్నారు. ఆంధ్ర వాళ్ళ దోపిడీకి గురైతే, నేడు కేసీఆర్ అండ్ కంపెనీ వాళ్ల దోపిడీకి తెలంగాణ సమాజం గురైందన్నారు. పరాయి పాలన వద్దంటే పనికిమాలిన పాలన వచ్చిందని , మరి ఇప్పుడు మన ప్రాంతం వాడు దోపిడీ చేస్తుంటే , పాతర పెట్టాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగండ్ల శ్రీనివాసరావు, అజ్మీర తండా గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు రవి, కిసాన్ సెల్ మండల పార్టీ అధ్యక్షుడు బాజా సత్యనారాయణ, ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి హరినాధ్, బండి రామారావు, సంగు లక్ష్మయ్య, తాతా నాగేశ్వరరావు, తమిర ఉపేందర్ రెడ్డి, పెద్ద రెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ నేలమర్రి రాములు, మండల యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ సైదులు, పిడమర్తి రాజేష్ , సోషల్ మీడియా నాయకులు బోడ చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పల్లెకు పక్కా రోడ్లు

- రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- రూ.1.25 కోట్లతో సీసీ రోడ్లను ప్రారంభించిన

**అశ్వాపురం, విశాల భారతి :** అశ్వాపురం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు బుధవారం నాడు విస్తృతంగా పర్యటించారు. మల్లెల మడుగు, ,రామచంద్రాపురం గ్రామపంచాయతీ పరిధిలో 1 కోటి 25 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి ప్రారంభించారు. గ్రామాలలో వారికి మంగళ హారతులతో పూల వర్షంతో డబ్బు చప్పులతో ఘన స్వాగతాలు పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ సీ ఎం మనసున్న మహారాజు ప్రజల అవసరాలను గుర్తించి అడగకుండానే అన్ని ఇస్తున్నారని ఆయన అన్నారు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతూ అనేక పథకాలు తీసుకువచ్చి పేదోళ్ల పెద్ద కొడుకులా వ్యవహరిస్తున్నారు. పినపాక నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నానని ఆయన అన్నారు, పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. ప్రజల అభివృద్ధి కోసమే నిరంతరం పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని ఆయన అన్నారు గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రతి పల్లెకు పక్కా రోడ్ల నిర్మించాలని సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు గ్రామాలను మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు రైతులకు పంట పెట్టుబడి సహాయం చేయాలని ధ్రుడ సంకల్పంతో రైతుబంధు రైతు బీమా వంటి పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారు అన్నారు. రానున్న రోజుల వ్యవధిలో గ్రామాలు మారుతాయని అయిన అన్నారు తెలంగాణ సర్కార్ అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలతో ముందుకు పోతున్నదని అన్నారు, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలతో రాష్ట్రం పురోగతి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలవడం సీఎం గొప్పతనం అని కొనియాడారు.

# ఆరు గ్యారంటీ స్కీమ్స్‌కు అనూహ్య స్పందన

- కాంగ్రెస్‌పార్టీ బయ్యారం టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి



**మహబుబాబాద్/ బయ్యారం, విశాల భారతి:** సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీమ్స్‌కు ప్రజల్లో అనూహ్య స్పందన వస్తోందని కాంగ్రెస్‌పార్టీ బయ్యారం టౌన్‌ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గ్రామాల్లో రచ్చబండల వద్ద ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. గ్రామాల్లో పది మంది కూడితే ఇదే చర్చ జరుగుతోందని, పట్టణ ప్రాంతాల్లో టీ స్టాల్లో కూడా ఇదే చర్చ జరుగుతుందన్నారు. 6 గ్యారంటీ కార్డుల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి కర్ణాటక లో మాదిరిగా తెలంగాణ లో కాంగ్రెస్‌పార్టీని అధికారం లోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి బహుమతిగా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పై ఉందని అన్నారు.



# చట్టసభల్లో అంగన్వాడీల సమస్యలు ప్రస్తావించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు వినతి

**భద్రాచలం, విశాల భారతి:** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు మినీ టీచర్లు గత పది రోజులుగా నిరాహార దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అన్యాయమని సీఐటీయూ డివిజన్ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి ఎమ్మెల్యేకి సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో ప్రస్తావిస్తానని సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ. అంగన్వాడి కేంద్రాల కు తాళాలు వేసి అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెలు చేస్తుంటే కలెక్టర్ జిల్లా ఐసీడీసీ అధికారులు అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగలగొట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు రెండు లక్షల 50 వేలు జీతం తీసుకుంటున్నారని మంత్రులు నాలుగున్నర లక్షలు జీతం తీసుకుంటున్నారని అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు మినీ టీచర్లు రూ. 7వేల నుంచి 13000 మాత్రమే జీతాలు ఇస్తున్నారని ఇది అన్యాయం కాదా? అని ప్రశ్నించారు. కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని గ్రాటి చట్టం అమలు చేయాలని తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె. బ్రహ్మాచారి, జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు పాయం రాధా కుమారి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం విజయశీల వీరభద్రమ్మ , ఏఐటీయూసీ డివిజన్ నాయకులు నోముల రామిరెడ్డి, ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ నాయకులు నరసమ్మ చిన్నారి పోలమ్మ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్‌లో మౌలిక వసతులు కల్పించాలి'

**మఠంపల్లి, విశాల భారతి :** మఠంపల్లి మండల పరిధిలోని రఘునాథపాలెం హైస్కూల్ నందు విద్యార్థులకు మౌలిక వసతులు, క్రీడా సామాగ్రి, పౌష్టిక ఆహారం, తరగతి గదులు వంటి మెరుగైన సదుపాయాలను కల్పించాలని, ఉన్నతాధికారుల కు విషయం తెలియజేయాలని ఎన్ఎస్‌యూఐ మండల నాయకులు పేర్కొన్నారు. బుధవారం ఎన్ఎస్‌యూఐ నాయకుల బృందం స్కూల్ హెడ్ మాస్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్ ఎస్ యూఐ అధ్యక్షుడు: సిహెచ్ లోకేష్ మండల మైనార్టీ నాయకులు ఎండీ అక్బర్, జానీ తదితరులు పాల్గొన్నారు.



## రెడ్యా నాయక్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

■ **బీఆర్ఎస్ యూత్ లీడర్ గుగులోతు రవినాయక్**

**మహబూబాబాద్/ కురవి, విశాల భారతి:** డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం రెడ్యానాయక్ తోనే సాధ్యం అని మరిపెడ డివిషన్ ఆత్మ చైర్మన్ తోట లాలయ్య, బి.ఆర్.ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ లు అన్నారు. నేడు కురవి మండలం కొత్తూరు జీ గ్రామంలో ఎస్డిఎఫ్ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో,రెడ్యానాయక్ గారి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందరికి అందుబాటులో వస్తున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రెడ్యానాయక్ నే భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలు చేసే కుట్రలు డోర్నకల్ నియోజకవర్గ పరిధిలో చెల్లవని అన్నారు. అభివృద్ధికి పర్యాయపదం రెడ్యానాయక్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు కట్ల కరుణాకర్, కట్ల కృష్ణ, బట్టు రాములు, బైరబోయిన సంపత్, రవి, జంగోజు ప్రసాద్, శివకృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.






## కేసీఆర్ చేసేదే చెప్తాడు.. చెప్పింది చేస్తాడు

■ **కాంగ్రెస్ పాలనలో కర్ఫ్యూలు, కరెంట్ కోతలు, పైరవీకారుల**
■ **మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

**బాల్కొండ, విశాల భారతి:** సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాలనలో పేదవారికే ప్రాధాన్యత తప్ప, పైరవీలకు ఏమాత్రం అవకాశం ఉండదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, శాసన సభ వ్యవహారాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని పడగల్ గ్రామంలో ప్రభుత్వం నూతనంగా నిర్మించిన 96 రెండు పడక గదుల ఇళ్ల సముదాయాన్ని బుధవారం మంత్రి వేముల అట్టహాసపంగా ప్రారంభించారు. నూతన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. 2బీహెచ్ కె సముదాయానికి కేసీఆర్ కాలనీగా నామకరణం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూమ్ పథకంలో ఎలాంటి పైరవీలకు తావులేకుండా, పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. 2బీహెచ్ కె నిర్మాణం కోసం రూ.6.29 కోట్లు వెచ్చించామను అన్నారు. ఇదే ప్రాంగణంలో అందుబాటులో ఉన్న స్థలంలో త్వరలోనే మరో 32 డబుల్ బెడ్ రూం ఇళ్లను కట్టించి రెండవ విడతగా అర్హులకు అందిస్తామని ప్రకటించారు. సొంత జాగా కలిగి ఉన్న మరో 62 మందికి గృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తామని అన్నారు. రైతు బంధు పథకం కింద రూ.73 వేలు కోట్ల నిధులను, రైతు రుణమాఫీ కింద రూ.36 వేల కోట్ల నిధులను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఒక్క పడగల్ గ్రామంలోనే సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల కోసం తెలంగాణ ప్రభుత్వం 71 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని వివరించారు. గ్రామంలోని 1090 మంది లబ్దిదారులకు ఆసరా పథకం కింద రూ.16.19 కోట్ల రూపాయల పెన్షన్లు, కల్యాణలక్ష్మి పథకం ద్వారా 187 మందికి కోటి 76 లక్షలు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 152 మందికి 74.85 లక్షలు, రైతు బంధు కింద 10.46 కోట్ల రూపాయలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఓ సింహాచలం, డీసీసీబీ వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీఓ వినోద్ కుమార్, ఆర్ అండ్ బీ ఎస్.ఈ రాజేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వర్షిణి రాజ్ కుమార్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**ఆమనగల్లు, విశాల భారతి:** ఆమనగల్లు మున్సిపాలిటీలోని ఎనిమిదో వార్డు బి.సి కాలనీ,సంకటోనీపల్లిలో టి యు ఎఫ్ ఐ డి సి నిధుల నుంచి రూ. 30 లక్షలతో 340 మీటర్ల వరకు చేపట్టుతున్న సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమములో మార్కెట్ డైరెక్టర్ రమేష్ యూత్ వింగ్ దేరంగుల వెంకటేష్, గణేష్, కాలనీ వాసులు ఖుద్దూస్, బాబా, బాలయ్య, కిరణ్, ఎల్లయ్య, శ్రీను, లక్ష్మమ్మ, అలివేలు, జంగమ్మ,బేగం, వెంకటయ్య, అచ్చమ్మగౌసియా పాల్గొన్నారు.



## సమాజంలో అందరూ భక్తి భావంతో మెలగాలి

**ఆమనగల్లు, విశాల భారతి:** సమాజంలో అందరూ భక్తి భావంతో మెలగాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ అన్నారు. కడ్తాల మండల కేంద్రంలోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో పాలసీతలీకరణ కేంద్రంలో ప్రతిష్టించిన గణనాధున్ని కడ్తాల మండల జడ్పిటిసి జర్పుల దశరథ నాయక్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ లు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణనాధుని ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమానికి గాను రూ.25 వేలను గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జడ్పిటిసి దశరథ్ నాయక్ చేతుల మీదుగా యూత్ అధ్యక్షులు మహేష్ రెడ్డికి అందజేశారు. అదేవిధంగా సమాజంలో అందరూ భక్తి భావంతో మెలగాలని, ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని,సమాజ శ్రేయస్సుకు అందరూ పాటుపడాలని జెడ్పిటిసి, చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో కడ్తాల మండల రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు పెంటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్, రావిచెడ్ ఎంపీటీసీ బొప్పిడి గోపాల్, సీనియర్ నాయకులు జాంగిర్ ఆలీ, చందో, వార్డు సభ్యులు బిక్షపతి, గురి గల రామచంద్రయ్య, హెచ్ ఆర్ మహేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు క్యామ వెంకటేష్, గ్రామ రైతు కోఆర్డినేటర్ మంగళపల్లి నరసింహ, మోహన్ సేటు, గ్రామ యూత్ అధ్యక్షులు కొప్పు కృష్ణ, కంబాలపల్లి రమేష్, జగన్, సురేష్, జగదీష్, హరీష్, కాలే శీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## విజయభేరి సభతో బిఆర్ఎస్, బిజెపి నాయకుల గుండెల్లో గుబులు

■ **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి**

**బాల్కొండ, విశాల భారతి:** కాంగ్రెస్ విజయభేరి సభలో ప్రకటించిన ఆరు పథకాలు బిఆర్ఎస్, బిజెపి నాయకుల గుండెల్లో గుబులు పుట్టేలా చేస్తున్నాయని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం భీమ్‌గల్ మండల కేంద్రంలోని ఎల్.జె ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొదిరి స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒకటేనన్నారు. దానికి ఉదాహరణ ఇటీవలే జరిగిన కాంగ్రెస్ పార్టీ విజయ భేరి సభ భగ్నం చేయాలని ఉద్దేశంతో వారంతా కలిసి వేరువేరుగా సభలు నిర్వహించారని అన్నారు. విజయ భేరి సభను నిర్వీర్యం చేయాలని ప్రయత్నం చేసినా ప్రజలు విజయవంతం చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీ స్కీమ్ తో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇవే హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే హామీలన్నింటిని నెరవేర్చిందని గుర్తు చేశారు.

**భీమ్‌గల్ బస్ డిపోను ఎలక్షన్ స్టంట్ గా మార్చకండి**

భీమ్‌గల్ పట్టణ ప్రజలను మోసం చేసేందుకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్ సరికొత్త నాటకంతో ముందుకు వచ్చారని అందులో భాగంగానే తూతూ మంత్రంగా బస్ డిపో ఏర్పాటు చేసి విస్తృతంగా ప్రచారం చేసుకొని వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన అన్నారు. బస్ డిపోను ఏర్పాటు చేయాలని చిత్తశుద్ధి ఉంటే డిపోకు మేనేజర్ ని, కార్యనిర్వహక సిబ్బందిని, ఇతర సిబ్బందిని నియమించి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేసిన తర్వాత ప్రారంభించాలి, కానీ హడావిడిగా కేవలం పేపర్ల పైననే బస్ డిపో ఏర్పాటు చేశారన్నారు. దయచేసి భీమ్‌గల్ పట్టణ ప్రజలు వారు ఆడుతున్న రాజకీయ క్రీడకు బలి కావద్దని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జీవన్, భీమ్‌గల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సయ్య, ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్, డిసిసి డెలిగేట్ రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రాజు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపాల్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కల్పనా, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగేంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వాక మహేష్, శేఖర్, లింబాద్రి, శివ, సురేష్, అవినాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ పట్టణములోని రెండవ వార్డు పరిధిలోని వడ్డెర కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాటుకురీ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత రోటరియన్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యములో ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవిని శాలువా కప్పి పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా ప్రముఖ న్యాయవాది, మున్సిపల్ కౌన్సిలర్ సంగీత ఖాందేష్ హాజరై మాట్లాడుతూ.. శ్రీదేవి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో బోధనలు చేస్తున్నారని, విద్యార్థుల సంఖ్య కూడా పెంచారని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలు శ్రీదేవికి కౌన్సిలర్ సంగీతా శాలువా కప్పి పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో పీఆర్ టి యు నాయకులు గోపాల్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గంతడ్కాల్ మండల్ గాంధీ నగర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఎంకన్న, రాములు, గంగారాం, లోకేష్, పురం అంజన్న, పిరన్న, భూమన్న, పాప్య ఉమ్మడి కంగ్టి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో నాగేష్ షేట్కార్ వారికీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ పటేల్, మారుతీ పటేల్, తదితరులు పాల్గొన్నారు



## మంత్రి హరీష్ రావు గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసింది ఏమీ లేదు

■ **టిపిసిసి ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్, విశాల భారతి:** తెలంగాణ హెల్త్ అండ్ ఫైనాన్స్ మినిస్టర్ హరీష్ రావు, ఎమ్మెల్యే భూపాల్ రెడ్డిలు మంగళవారం నియోజకవర్గంలో వివిధ మండలాల్లో జరిగినటువంటి కార్యక్రమంలో గొప్పలు చెప్పుకోవడానికి పోటీ పడ్డారని, అలా కాకుండా ప్రజలు పడుతున్న తిప్పలు తీర్చాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో డాక్టర్లు, మందులు లేక రోగులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాంక్షన్ చేసినటువంటి పనులను మాత్రమే బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిందని ఆయన చెప్పారు. పేద ప్రజలకు సరైన విద్య, వైద్యం అందించడానికి సరైన చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం అన్ని వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో క్వాలిటీ లేని ఫుడ్ ను పిల్లలకు అందిస్తున్నారన్నారు. పోటాపోటీగా శంకుస్థాపనలు చేయడం వాటిని మళ్లీ మర్చిపోవడం బిఆర్ఎస్ కు అలవాటే నన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భోజి రెడ్డి, దారం శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు



## సంక్షేమ పథకాలతోనే పార్టీలో చేరికలు

**ఆమనగల్లు, విశాల భారతి:** సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నసంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు, వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాల్ మండలంలోని రావిచేడ్ గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నేతలు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పరమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో బుధవారం గులాబీ గూటిలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మోడల్ గా నిలిచిందన్నారు. గత ప్రభుత్వాలు తెలంగాణను విస్మరించి అభివృద్ధిని అడ్డుకున్నాయని తెలిపారు. కార్యకర్తల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ సర్పంచ్ లక్ష్మి నర్సింహా రెడ్డి, రైతు సమన్వయ సమితి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి మంజుల, చంద్రమౌళి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ ను ఆరోగ్య శ్రీగా చెప్పుకోవడం సిగ్గు చేటు



**నారాయణఖేడ్, విశాల భారతి:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో పచ్చి అబద్ధాలు వల్లె వేశారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రూ. 5 లక్షల విలువైన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తమ ఆరోగ్య శ్రీ పథకంగా మంత్రి హరీశ్ రావు ప్రచారం చేసుకోవడంపై సంగప్ప మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆరోగ్య శ్రీ పథకం పేరు పెట్టుకుని సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు ఫొటోలను మాత్రమే ఏ విధంగా పెట్టుకుంటారని ప్రశ్నించారు. ఆయుష్మాన్ భారత్ పథకానికి సంబంధించిన రూ. 5 లక్షలు ఫామ్ హౌస్ నుంచి ఇస్తున్నారా అని అడిగారు. అదేవిధంగా మంగళవారం మంత్రి హరీశ్ రావు నారాయణఖేడ్ నియోజకవర్గ పర్యటనలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని సంగప్ప దుయ్యబట్టారు. సిద్ధిపేటలో కట్టించిన చెక్ డ్యాంలు, చెరువులు, రంగనాయకసాగర్ నిర్మాణాలు రాష్ట్రమంతా ఉన్నట్లు హరీశ్ రావు భ్రమ పడుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికే ప్రతిఏటా గిరిజనులు చెరుకు కొట్టడానికి వలస వెళ్తుంటారని, ఉపాధి లేక నారాయణఖేడ్ యువత హైదరాబాద్ తో సహా వివిధ పట్టణాల్లో బతుకు వెల్లదీస్తున్నారని సంగప్ప ఆవేదన వ్యక్తం చేశారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుకు సీఎం ఒకసారి.. హరీశ్ రావు మరోసారి శంకుస్థాపనలు చేసి నారాయణఖేడ్ ప్రజల చెవిలో పూలు పెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు నారాయణఖేడ్ ప్రజల్లో చైతన్యం వచ్చిందని, హరీశ్ రావు మోసపు మాటలను నమ్మే పరిస్థితి లేదని సంగప్ప అన్నారు.



## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న

# మున్సిపల్ చైర్మన్ వెంకటరెడ్డి

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల పట్టణంలో యువ శక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 27వ ఏకాదశ గణపతి ఉత్సవాలలో భాగంగా 3వ రోజు రామగిరి రామారావు లీలావతి,రామగిరి నవీన్ లు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పాల్గొని వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కురెళ్ళ లింగస్వామి స్థానిక కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పోన్నం లక్ష్మయ్య, దాసరి నరసింహ, సిలివేరు లింగస్వామి, యువశక్తి యువజన సంఘం ఉపాధ్యక్షులు బెల్లం క్రాంతి కుమార్, కార్యదర్శి గుండ్లపల్లి వెంకన్న,సభ్యులు రిశ్వంత్, ప్రసాద్, ముస్తఫా, సాయి కిరణ్, సాయి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బీజేపీకి జిల్లా కార్యదర్శి గర్దాస్ సురేశ్ రాజీనామా



**రామన్నపేట, విశాల భారతి :** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామ ఉప సర్పంచ్, బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గర్దాస్ సురేశ్ తన బీజేపీ కార్యదర్శి పదవికి, పార్టీ కి రాజీనామా చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డికి లేఖ ద్వారా తన రాజీనామా అందజేశారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు, కార్యకలాపాలు నచ్చక రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తాను 35 ఏండ్లు బీజేపీ లో పనిచేశానని, పార్టీ వ్యవహరిస్తున్న తీరుకు మనస్థాపం చెంది రాజీనామా చేస్తున్నానని సురేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే తన భవిష్యత్‌కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.



# గణపతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భగత్

**హాలియా, విశాలభారతి:** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడిని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను యూత్ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి ఎం ఫౌండేషన్ చైర్మన్ నల్లగొండ ఆంజనేయులు, హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, పాక్స్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మూడో వార్డు అధ్యక్షుడు రావులపాటి ఎల్లయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మద్దిమడుగు మార్క్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## వాడాయి గూడెంలో

# అభివృద్ధి పనులు పరిశీలించిన సర్పంచ్

**భువనగిరి టౌన్, విశాల భారతి :** భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో సర్పంచ్ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఉదయం గణేష్ మండప నిర్వాహకులకు రాచకొండ పోలీస్ వారి ముఖ్య సూచనల పోస్టర్ ను ఆవిష్కరించారు. అలాగే గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించగా అందులో పాల్గొన్నారు. అలాగే నూతన సిసి రోడ్లు నిర్మాణం కోసం ఊరు మొత్తం తిరిగి పరిశీలించారు. గ్రామ దుర్గమ్మ దేవలయ ఆవరణలో ఓపెన్ జీమ్ ఏర్పాటు చేయగా కొబ్బరికాయ కొట్టి జిమ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ గౌడ్, గ్రామ కార్యదర్శి అమని , పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గండూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్యాపేట, విశాల భారతి :** 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ విద్యానగర్ నందు గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ సమీపంలో గజానన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, విద్యానగర్ లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పంపిణీ చేసిన మట్టి విగ్రహాలను వార్డులో అనేక చోట్ల నెలకొల్పినట్లు తెలిపారు. వార్డులో ఇంటింటికి మట్టి విగ్రహాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. గణేష్ ఉత్సవాలలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, నిమజ్జన కార్యక్రమం పోలీసు శాఖ వారి సూచనల మేరకు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు సయ్యద్ సలీం, రాచకొండ శ్రీనివాస్, కలకోట లక్ష్మయ్య, గుండా శ్రీధర్, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్, ఫణి, ఉమారాణి, గజానన్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతకు నాణ్యతకు మారు పేరు కరీంనగర్ డెయిరీ

- **పాల ఉత్పత్తిదారులకు భరోసా కరీంనగర్ డెయిరరీ.**
- **అనేక సంక్షేమ పథకాలతో ఆదర్శంగా కరీంనగర్ డెయిరీ.**
- **హుస్నాబాద్ లో పాడి రైతు భరోసా చెక్కుల పంపిణీలో చైర్మన్ చెలిమెడ రాజేశ్వరరావు.**



**చిగురుమామిడి,విశాలభారతి:** స్వచ్ఛతకు నాణ్యతకు మారుపేరుగా కరీంనగర్ డెయిరీ నిలుస్తుందని,పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను అమలు చేస్తూ కరీంనగర్ డెయిరీ ఆదర్శంగా నిలుస్తుందని కరీంనగర్ డెయిరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వరరావు తెలిపారు.బుధవారం హుస్నాబాద్ పాల శీతలికరణ కేంద్రంలో పాటి రైతు భరోసా పథకంలోనీ 31మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 50వేల రూపాయల చొప్పున మొత్తం 15లక్షల 50వేల రూపాయల చెక్కులను చైర్మన్ రాజేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. పాడి రైతు సంక్షేమ నిధిలో ముగ్గురు లబ్ధిదారులకు 90వేల చెక్కులను అందజేశారు.పశుగ్రాసం పెంచుకున్న 70మంది పాల ఉత్పత్తిదారులకు 80వేల రూపాయల చెక్కులను అందజేశారు.ఆడదుడల పెంపకం పెంపకం పథకంలో భాగంగా 110మంది పాటి రైతులకు 55వేలు అందజేసినట్లు చైర్మన్ వివరించారు.హుస్నాబాద్,కోహెడ బిఎంసియు పరిధిలోని 367మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 8వందల రూపాయల చొప్పున స్కాలర్షిపను అందజేసినట్లు పేర్కొన్నారు. పాడి రైతులకు ఆర్థిక భరోసా,వినియోగదారులకు ఆరోగ్య రక్షణకల్పించాలన్న లక్ష్యంతోటే కరీంనగర్ డెయిరీనిరంతరం పనిచేస్తుందన్నారు.పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకున్నట్లయితే రైతులు మరింత ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని చెప్పారు. హుస్నాబాద్ లో 8వేల లీటర్లు, సుందరగిరిలో 55వందల లీటర్లు, అంతకపేటలో 5వేల లీటర్లు, నర్మెట 2వేల లీటర్లు, పోచన్నపేటలో 4వేల లీటర్లు,ఎర్రబెల్లిలో 4వేల లీటర్లు,ఘనపూర్ లో 5వేల లీటర్లు,శ్రీరాములపట్లలో 3వేల లీటర్లు,కోహెడలో 6వేలు లీటర్ల పాల ఉత్పత్తి ప్రతి రోజు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డెయిరీ డైరెక్టర్ నారాయణరెడ్డి, హుస్నాబాద్ ఎమ్ సిసి,పీ అండ్ ఐ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హుస్నాబాద్ ఎమ్ సి సి మేనేజర్ చింతపుల నాగయ్య, అసిస్టెంట్ మేనేజర్ తిరుపతిరెడ్డి, సూపర్వైజర్లు రాంరెడ్డి,వీరస్వామి, సీతా రవి,అప్పల మల్లయ్య,పలు గ్రామాల అధ్యక్షులు కొత్త తిరుపతి,తాళ్లపల్లి సంపత్ గౌడ్, రమేష్,అన్వర్ పాషా, వంటకాల సంపత్ రెడ్డి,పీచు మల్లారెడ్డి ,కర్ర అశోక్ రెడ్డి, వివిధ గ్రామాల పాల ఉత్పత్తిదారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# రంగు తువ్వాల వీడియో పోస్టర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్

**చిట్యాల,విశాలభారతి:** బలగం సినిమా ఫ్రేమ్ సాదేవులు, శ్రీనివాస నాయుడు ,భీష్మ చారి, భూమిక ప్రధాన పాత్రల్లో నటించిన రంగు తువ్వాల సాంగ్ ఫుల్ వీడియో బుధవారం భీష్మ యూ ట్యూబ్ చానెల్ లో రిలీజ్ అవుతున్న సందర్భంగా చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటి రెడ్డి చిన వెంకట్ రెడ్డి నివాసంలో పాటకి సంబంధించి ఫుల్ వీడియో పోస్టర్ నీ చైర్మెన్ చేతుల మీదుగా రిలీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాట రచయిత భీష్మ చారి పాట రాయడం పాడడం,మరీ అందులో ప్రధాన పాత్రలో నటించడం చాలా సంతోషం అన్నారు. గతంలో నర్రా రాఘవరెడ్డి గురించి పాటలు రాసి ఉద్యమాల గజ్జెలు అనే ఆల్బమ్ చేసినపుడు నేను కూడా సహకారం అందించానని గుర్తు చేసుకున్నారు.రంగు తువ్వాల పాట చాలా బాగా వుంది అందరినీ ఆలోచింప చేసే విధంగా వుంది అందరూ చూడాలని కోరారు. నిర్మాత కృష్ణయ్య మాట్లాడుతూ భీష్మ చారి మా బాల్య మిత్రులు ఎంతో ప్రతిభ వుంది పాట గురించి చెప్పగానే పాటకు అయ్యే ఖర్చును అందించాలని నిర్ణయించుకున్నానని గతంలో కూడా రాఘవరెడ్డి సాంగ్స్ కూడా మేమే చేశామని అన్నారు. రచయిత భీష్మ చారి మాట్లాడుతూ చిట్యాల, శివనేనీ గూడెం ,జనంపల్లీ, గోపలాయ పల్లి గ్రామాల్లో చిత్రీకరణ సన్నివేశాలు జరిగాయని ఈ పాటకి సహకారం అందించిన దర్శక నిర్మాతకి, సహనటులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరి కృష్ణ, నర్రా బిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గ్యారంటీ స్కీమ్స్‌పై ప్రజలకు అవగాహన

**భువనగిరి, విశాల భారతి :** సోనియా గాంధీ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో, 6 కార్డులను బుధవారం భువనగిరి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో, వలిగొండ మండలం ,పులిగిల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో, యువజన కాంగ్రెస్ యూత్ జోడో బూత్ జోడో,డోర్ టు డోర్ క్యాంపనిగ్ కార్యక్రమంలో పులిగిల్ల గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భువనగిరి అసెంబ్లీ యోజన కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ వేలి మినేటి సురేష్ గారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రజలకు తీసుకెళ్లాలని పులిగిల్ల గ్రామానికి చేయడం జరిగిందని అన్నారు అలాగే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండి అవేస్ చిస్తి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొల్లూరు రాజు, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి దయ్యాల శ్రీశైలం , పులిగిల్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పాశం స్వామి ,యువజన కాంగ్రెస్ నాయకులు వడ్డేమాన్ దేవేందర్, నరేష్, సురేష్, కృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.




# కౌన్సిలర్ అరెస్టుకు నిరసనగా ధర్నా

**భువనగిరి టౌన్ , విశాల భారతి :** డ్రైనేజీ సమస్య కోసం మున్సిపల్ ఆఫీస్‌లో శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి ఆఫీస్‌కు వచ్చిన 4వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ నాయిని అరుణ పూర్ణచందర్ గారిని పోలీసుల అండతో అరెస్టు చేయించడానికి నిరసిస్తూ బుధవారం భువనగిరి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తూ ధర్నా చేపట్టారు. అనంతరం కౌన్సిలర్ నాయిని అరుణ పూర్ణచందర్ గారిని కలిసి వారిని పరామర్శించి ఈ సమస్య వారం రోజుల్లో30 మీటర్ల డ్రైనేజ్ పైప్ లైన్లో నిర్మాణం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పిసిసి ప్రధాన కార్యదర్శి పోతన్న ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడినటువంటి ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యల కొరకు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని ప్రజల సమస్యలను పరిష్కరించడం కొరకు కార్యాలయంలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తే పోలీసుల అండలతో అరెస్టు చేయించడం శోచనీయమని సిగ్గుచేటని మహిళా కౌన్సిలర్ అని చూడకుండా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం ఎంతవరకు సమంజసం అని అధికార పార్టీకి చెందినటువంటి చైర్మన్ మరియు ఎమ్మెల్యేను ప్రశ్నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ 26వ వార్డు కౌన్సిలర్ వీరపాక నరసింహ 27 వార్డ్ కౌన్సిలర్ నజీమా నస్రిన్ సలావుద్దీన్ 28వ వార్డ్ కౌన్సిలర్ కైరం కొండ వెంకటేష్ 19వ వార్డ్ కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్ 34 వ వార్డు కౌన్సిలర్ కోళ్ల దుర్గా గంగాభవాని నాయకులు గ్యాస్ చిన్న కాలియా నాగరాజ్ బట్టు సందీప్ వడిచర్ల శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

చౌటుప్పల్ ,విశాలభారతి: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం మండల విస్తృత సమావేశం మండల కార్యవర్గ సభ్యులు తడక మోహన్ అధ్యక్షున నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సంక్షేమ పథకాలు రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా గ్రామసభల ద్వారా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలల్లో రాజకీయ జోక్యంతో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని అవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల నిధులు పార్టీ నిధులు కాదని ఆ నిధులు ప్రజల డబ్బులని పేర్కొన్నారు. కాబట్టి దళిత బంధు కళ్యాణ లక్ష్మి పెన్షన్లు బిసి మైనార్టీ లోన్లను నిరంతరం కొనసాగించాలని అర్హులైన పేదలను ఆ గ్రామ సభల ద్వారా గుర్తించి సంక్షేమ పథకాలు అమలులో జవాబుదారితనం ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి గడ్డం వెంకటేష్‌రాగరి కిష్టయ్య పి మధు వెంకటేష్ శ్రీనివాస్ రెడ్డి రామ్ రెడ్డి అశోక్ బాలరాజు శ్రీశైలం యాదమ్మ నందీశ్వర్ యాదగిరి అంజయ్య శ్రీకాంత్ బాలనరసింహ స్వరూప పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక



**మునగాల, విశాల భారతి:** మండల కాంగ్రెస్ మహిళ కమిటీ బుధవారం ఎన్నుకోవడం జరిగింది. మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా ఎలక శ్రీలత రెడ్డి, ఉపాధ్యక్షులుగా సాగర్ల సరిత, కుంభం లింగమ్మ, ప్రధాన కార్యదర్శిగా కాలే జయమ్మ, కుందూరు సావిత్రి, సుభద్ర, కార్యదర్శిగా కాసర్ల పద్మ , గోవిందమ్మను మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కోదాడ నియోజక వర్గంలో పూర్వ వైభవం తీసుకురావాలని కోదాడలో కాంగ్రెస్ జెండా వేగురవేయలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క కార్యకర్త గెలుపు కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాసాల కోటేశ్వరావు, మండల సీనియర్ నాయకులు కాలే సామేలు, మట్టయ్య, కాసర్ల వెంకట్, గంగుల హరిబాబు, మండల కాంగ్రెస్ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోస్టల్ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి

**నూతనకల్, విశాల భారతి :** నూతనకల్ గ్రామపంచాయతీ ఆఫీస్ నందు పోస్టల్ శాఖ ప్రవేశపెట్టిన వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ శాఖ ఈస్ట్ జోన్ ఇన్స్పెక్టర్ గౌని సురేష్ తెలిపారు. డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా నూతనకల్ మండల కేంద్రంలో బుధవారం సర్పంచి కరుణశ్రీ గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ ఖాతాలు, పోస్ట్ ఆఫీస్ భీమా పథకాలపై ప్రత్యేకంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ఈస్ట్ జోన్ ఇన్స్పెక్టర్ గౌని సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ఖాతాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోస్ట్ ఆఫీస్ భీమా పథకంతో ఎన్నో లాభాలు ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , ఎంపీటీసీ 2పన్నాల రమ, పంచాయతీ సెక్రెటరీ రవిశర్మ అతిథిలుగా హాజరయ్యారు. ఆయా పథకాలపై పోస్టల్ శాఖ అధికారులు గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ అధికారులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ ఉమశంకర్, మేల్ ఓవర్సీస్ అప్పయ్య ,ఆంజనేయులు, బిపిఎంలు బండపల్లి లింగయ్య, చిలువేరు చంద్రయ్య ,చలమల్ల నరేష్ గౌడ్ ,పులుసు శ్రీనివాస్ , గడ్డమీది లక్ష్మణ్. దామల్ల వెంకన్న ,చైతన్య, అశోక్, గాలయ్య, కవిత రమేష్ ,నాగరాజు నవీన్. బాస్కర్, యాకూబ్ ప్రియాంక, దివ్య ,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# అక్కినేని తెలుగు ప్రజల హృదయాల్లో జీవించే ఉంటారు

**: మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్యనాయుడు**

నటసామ్రాట్ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారి శత జయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోస్ లో నిర్వహించిన కార్యక్రమంలో అక్కినేని నాగేశ్వరరావు గారి విగ్రహాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ, పారిశ్రామిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, అభిమానులు, అక్కినేని కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు మహేశ్‌బాబు, నమ్రతా శిరోద్కర్, రామ్‌చరణ్, మోహన్ బాబు, ఎస్ఎస్ రాజమౌళి, ఎం.ఎం. కీరవాణీ , నాని, మంచు విష్ణు, జగపతిబాబు, రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్, జయసుధ, బ్రహ్మానందం, అల్లు అరవింద్, అశ్వినీదత్, దిల్ రాజు, మురళీమోహన్, సుబ్బరామిరెడ్డి, సి కళ్యాణ్, చినబాబు, నాగవంశీ, ఎస్ గోపాల్ రెడ్డి, వైవిఎస్ చౌదరి, జెమిని కిరణ్, గుణ్ణం గంగరాజు, అనుపమ్ ఖేర్, నాజర్ తదితరులు పాల్గొని శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. అక్కినేని నాగేశ్వరరావు గారు మహా నటుడు. మహా మనిషి. ఆయన అంటే నాకు చాలా అభిమానం. ఈ విగ్రహంలో జీవకళ ఉట్టిపడుతోంది. ఆయనే నిల్చున్నారా అనేలా ఉంది. నాకు నాగేశ్వరరావు గారితో వ్యక్తిగత పరిచయం ఉంది. నేను,ఆయన అనేక విషయాలపై మాట్లాడుకునే వాళ్లం నాగేశ్వరరావు గారు జీవితమంతా నటిస్తూనే ఉన్నారు. ఆఖరి రోజు వరకూ నటించిన నటుడు నాకు తెలిసి మరొకరు లేరు. సినిమా రంగంలో విలువలు పాటించిన మహావ్యక్తి నాగేశ్వరరావు గారు. నాగేశ్వరరావు గారు ఒక పెద్ద నటనా విశ్వ విద్యాలయం. నాగేశ్వరరావు గారు జీవితాన్ని చదివారు. జీవితంతో ఆయన పోరాటం చేశారు. దాన్ని ప్రేమించారు. ఆస్వాదించారు. నేను సినిమా, వైద్యం, సేవా రంగాల్లో వారసత్వాన్ని ప్రోత్సహిస్తాను. ఇందులో వారసత్వం కష్టపడితే వస్తుంది. వారసత్వం కావాలంటే జవసత్వం వుండాలి. ఆ జవసత్వాలు గూర్చుకొని వారసత్వాన్ని అక్కినేని వారసులు నిలబెట్టడం చాలా సంతోషంగా వుంది. మహావ్యక్తి శ్రీ అక్కినేని నాగేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించే గౌరవం నాకు కల్పించినందుకు వారి కుటుంబ సభ్యులందరికీ అందరికీ ధన్యవాదాలు'' తెలియజేశారు.

# మేం ఇద్దరం మంచి స్నేహితులం



మహానటి ఫేం కీర్తి సురేష్ పెళ్లి గురించి గత కొన్నాళ్లుగా వార్తలు వస్తూనే ఉన్నాయి. ఆ మధ్య చెన్నైకి చెందిన ఒక బిజినెస్ మెన్ తో కీర్తి సురేష్ వివాహం జరుగబోతుంది అంటూ ప్రచారం జరిగింది. కాని ఆ వార్తలు నిజం కాదని ఆ తర్వాత క్లారిటీ ఇచ్చారు. ఇప్పట్లో పెళ్లి గురించి ఆలోచన లేదని కీర్తి సురేష్ ఒక ఇంటర్వ్యూలో పేర్కొంది. కీర్తి సురేష్ పెళ్లి గురించి ఆ మధ్య వార్తలు రాలేదు. కానీ ఈ మధ్య మళ్లీ పెళ్లి వార్తలు సందడి చేస్తున్నాయి. సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచంద్రన్ తో కీర్తి సురేష్ ప్రేమలో ఉందని వార్తలు వచ్చాయి. ముఖ్యంగా కీర్తి సురేష్ మరియు అనిరుధ్ క్లోజ్ గా ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యి అందరి దృష్టిని ఆకర్షించాయి. ఆ ఫోటోలు చూసిన చాలా మంది కూడా వీరిద్దరి పెళ్లి వార్తలు నిజమేనేమో అనుకున్నారు. కానీ అసలు విషయం ఏంటి అంటే ఇద్దరు మంచి స్నేహితులు మాత్రమేనట. ఈ వార్తల మీద ఇప్పటికే కీర్తి తండ్రి ఫేక్ న్యూస్ అని క్లారిటీ ఇచ్చారు ఇప్పుడు కీర్తి కూడా ఇది తప్పుడు వార్తలు అని సమాధానం ఇచ్చింది, కీర్తి సురేష్ మాట్లాడుతూ.. పెళ్లి గురించి వస్తున్న వార్తలు కేవలం పుకార్లు మాత్రమే. మేము ఇద్దరం మంచి స్నేహితులం. అతడు ఒక మంచి స్నేహితుడు. అంతకు మించి ఏం లేదు అని పేర్కొంది. మీడియాలో వార్తలను ప్రచురితం చేసే సమయంలో క్లారిటీ తీసుకోవాల్సిన అవసరం ఉందని కొందరు ఇండస్ట్రీ వర్గాల వారు ఈ విషయమై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# గీతా ఆర్ట్స్ #NC23 లో సాయి పల్లవి



యువ సామ్రాట్ నాగ చైతన్య, దర్శకుడు చందూ మొండేటి పాన్ ఇండియా చిత్రం #NC23 ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దాదాపు నెల రోజుల క్రితమే ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభించిన టీమ్, త్వరలోనే సినిమా షూటింగ్‌ని ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తోంది. బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, తెలుగుతో పాటు హిందీలో అనేక కల్ట్ హిట్‌లను అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ పై నిర్మాత అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని సగర్వంగా సమర్పిస్తున్నారు. ప్రీప్రొడక్షన్ వర్క్‌స్‌లో భాగంగా, నిన్న సినిమాలో హీరోయిన్ కూడా టీమ్‌తో జాయిన్ అయ్యారు. అయితే ఈ రోజు మేకర్స్ ఆమె ఎవరో వెల్లడించారు. వెరీ బ్యూటీఫుల్, ట్యాలెంటెడ్ హీరోయిన్ సాయి పల్లవి వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కనున్న ఈ ప్రతిష్టాత్మక సినిమాలో హీరోయిన్ గా టీంలో చేరారు. నాగచైతన్య, సాయి పల్లవి గతంలో సూపర్ హిట్ 'లవ్ స్టోరీ' చిత్రంలో కలిసి పనిచేశారు. కొత్త సినిమాలో తమ అద్భుతమైన కెమిస్ట్రీతో మనల్ని ఉర్రూతలూగించబోతున్నారు. #NC23 నాగ చైతన్య, చందూ మొండేటి ఇద్దరికీ అత్యంత భారీ బడ్జెట్ చిత్రం అవుతుంది. హై ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్‌తో గ్రాండ్‌గా ఈ సినిమా రూపొందనుంది. కేవలం ప్రీ ప్రొడక్షన్ పనులకే నిర్మాతలు మంచి బడ్జెట్‌ను వెచ్చిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు.



# 28న చంద్రముఖి 2 గ్రాండ్ రిలీజ్

స్టార్ కొరియోగ్రాఫర్, యాక్టర్, ప్రొడ్యూసర్, డైరెక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ మూవీ 'చంద్రముఖి 2'. అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రాన్ని సీనియర్ డైరెక్టర్ పి.వాసు తెరకెక్కించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా మూవీగా సెప్టెంబర్ 28న ఈ సినిమా విడుదలవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో 'చంద్రముఖి 2' చిత్రాన్ని శ్రీ లక్ష్మి మూవీస్ బ్యానర్‌పై తెలుగులోరిలీజ్ చేస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన 'చంద్రముఖి 2' ట్రైలర్ సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్స్ట్ రేంజ్‌కి తీసుకెళ్లింది. 17 సంవత్సరాల క్రితం చంద్రముఖి తన బందీగా ఉంటున్న గది తలుపులు తెరుచుకుని వేట్టయ రాజాపై పగ తీర్చుకోవటానికి ప్రయత్నించి విఫలమైంది. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు తన పగ తీర్చుకోవటానికి చంద్రముఖి మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓ వైపు హారర్, మరో వైపు కామెడీ ఎలిమెంట్స్‌తో చంద్రముఖి 2 అలరించనుందని ట్రైలర్‌లో స్పష్టమైంది. చంద్రముఖిగా కంగనా రనౌత్ మెప్పించనుండగా.. ఓ వైపు స్టైలిష్ లుక్, మరోవైపు వేట్టయ రాజాగా రాఘవ లారెన్స్ అలరించబోతున్నారు. సెప్టెంబర్ 24న 'చంద్రముఖి 2' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్ జె.ఆర్.సి.కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించబోతున్నారు. ప్రముఖ ఈవెంట్ ఆర్గనైజర్స్ యువీ మీడియా ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో గ్రాండ్ లెవల్లో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది.

# కోట బొమ్మాళి PS సాంగ్ 'లింగి లింగి లింగిడి' సక్సెస్ సెలబ్రేషన్స్



తెలుగులో అనేక విభిన్న సినిమాలు నిర్మించి సూపర్ హిట్లు, బ్లాక్ బస్టర్లు అందుకుంది. GA2 పిక్చర్స్ బ్యానర్. ఈ బ్యానర్ ద్వారా భలే భలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాలా, ప్రతి రోజు పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ లాంటి సినిమాలు నిర్మించగా కొన్ని ఇతర భాషలు సినిమాలను కూడా తెలుగులో రిలీజ్ చేసి సక్సెస్ లనుఅందుకున్నారు. .ఈ సినిమాకి నిర్మాతలుగా బన్నీ వాస్, విద్యా కొప్పినీడి వ్యవహరిస్తున్నారు. శ్రీకాంత్ మేక ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రత్యేక పాత్రలో నటిస్తోంది. రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన శ్రీకాకుళం మాస్ సెన్సేషనల్ సాంగ్ "లింగి లింగి లింగిడి" సోషల్ మీడియా మాధ్యమాల్లో ఎవరు ఊహించని రీతిలో దూసుకుపోతుంది. ఫేమ్ పి.రఘు సాహిత్యం అందించడంతోపాటు స్వయంగా పాడిన తీరు అందర్నీ ఆకర్షిస్తుంది. .ఈ పాటతో సినిమాపై అంచనాలు తారస్థాయికి చేరాయి. జోహార్, తేజ మార్ని ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ పాట సక్సెస్ సెలబ్రేషన్స్ సందర్భంగా నిర్మాత బన్నీ వాసు .. మాట్లాడుతూ: ఒక పాట హిట్ అయితే సక్సెస్ మీట్ చేయడం మాకు తెలిసింది ఫస్ట్ టైం అనుకుంటా ఈ సాంగ్ ఎలా ఉందంటే సోషల్ మీడియాలో 5000 రూల్స్ తో ట్రెండింగ్ లో ఉంది 14 మిలియన్ ఇంస్టాగ్రామ్ న్యూస్ తో తీసుకుపోతుంది తెలుగోడి జానపదం దమ్ము ఇది మీ అందరూ సపోర్ట్ చేస్తే జానపదాన్ని ఎక్కడకు తీసుకెళ్లొచ్చు.

# 'మార్క్ ఆంథోని'ని సక్సెస్ చేసిన తెలుగు ప్రేక్షకులకు థాంక్స్

**: హీరో విశాల్**




యాక్షన్ హీరో విశాల్, ఎస్ జే సూర్య, రీతూ వర్మ కాంబోలో వచ్చిన 'మార్క్ ఆంథోని' బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన ఈ మూవీని ఎస్ వినోద్ కుమార్ నిర్మించారు. ఈ చిత్రానికి జీ వీ ప్రకాష్ కుమార్ సంగీతాన్ని అందించారు. సెప్టెంబర్ 15న రిలీజ్ అయిన ఈ చిత్రం సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. మంచి వసూళ్లతో మూవీ ప్రదర్శింపబడుతుండటంతో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో విశాల్ మాట్లాడుతూ.. 'మార్క్ ఆంథోని చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్. రివ్యూలు బాగుండి, కలెక్షన్లు కూడా బాగా వచ్చే సినిమాలు చాలా అరుదుగా ఉంటాయి. వాటిలో మార్క్ ఆంథోని ఉండటం ఆనందంగా ఉంది. కరోనా తరువాత ఆడియెన్స్ ఏ సినిమాకు వెళ్లాలన్నా చాలా ఆలోచిస్తున్నారు. థియేటర్లకు జనాలను రప్పించడమే పెద్ద సవాలుగా మారింది. రెండున్నర గంటల సినిమాను రెండున్నర నిమిషాల ట్రైలర్‌లో చూపించి, ఆకట్టుకుని రప్పించాలి. అలా మా ట్రైలర్ అందరికీ నచ్చింది. ఇప్పుడు సినిమాను చూస్తున్నారు. వారు పెట్టిన టికెట్ డబ్బులకు సరిపడా వినోదం ఇచ్చినందుకు నాకు ఆనందంగా ఉంది. ఈ చిత్రంలో ఎస్ జే సూర్య గారు అద్భుతంగా నటించారు. ఆయనతో కలిసి నటించడం సంతోషంగా ఉంది. సినిమాలోని ప్రతీ సీన్‌కు అందరూ పగలబడి నవ్వుతున్నారని తెలిసి ఆనందంగా ఉంది. సునిల్ గారి కామెడీ ఓ మెడిసిన్ లాంటిది. అధిక్ నాకు ఈ కథ నెరేట్ చేసినప్పుడే సినిమా హిట్ అవుతుందని అనుకున్నాం. అధిక్‌తో సినిమా చేస్తున్నానని తెలియడంతో ఇండస్ట్రీలో కొంత మంది వద్దని వారించారు. కానీ అధిక్ నెరేషన్ నాకు నచ్చింది. సినిమా బాగా తీస్తాడని నాకు నమ్మకం ఉండేది. చెప్పింది చెప్పినట్టుగా తీశాడు. ఈ సినిమాను జనాలు థియేటర్లోనే చూస్తున్నారు. నాకు సంతోషంగా అనిపిస్తోంది. తెగిన ప్రతీ టికెట్ నుంచి ఒక రూపాయి రైతులకు ఇస్తాను. మా సినిమాను ఇంకా చూడని వాళ్లుంటే థియేటర్లో చూడండి అని అన్నారు.



# అమ్మ అయినా తగ్గని అందం

బాలీవుడ్ క్యూట్ బ్యూటీగా పేరు దక్కించుకుని స్టార్ హీరోయిన్ గా ఎదిగిన ముద్దుగుమ్మ ఆలియా భట్. కెరీర్ పీక్స్ లో ఉన్న సమయంలోనే బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్ కపూర్ ను వివాహం చేసుకోవడంతో పాటు గత ఏడాది నవంబర్ లో బిడ్డకు కూడా ఆలియా జన్మనిచ్చిన విషయం తెల్సిందే. పెళ్లి, పిల్లలు అవ్వగానే సాధారణంగా కొందరు హీరోయిన్స్ కెరీర్ ముగిసింది అనుకుంటారు. కానీ ఆలియా మాత్రం బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే షూటింగ్ కు హాజరు కావడం తో పాటు, రెగ్యులర్ గా తన హాట్ అందాల ఫోటో షూట్స్ ను సోషల్ మీడియా ద్వారా విడుదల చేస్తూ వస్తోంది. తాజాగా మరోసారి సోషల్ మీడియాలో బ్యాక్ అందం చూపిస్తూ తన ఫోటోతో సందడి చేసింది. గతంలో మాదిరిగా హద్దులు దాటి స్కిన్ షో చేయడం మానేసిన ఆలియా తాజాగా ఈ స్టిల్ లో అదరగొట్టింది అన్నట్లుగా ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత కూడా అందం ఏమాత్రం తగ్గలేదు అన్నట్లుగా నెటిజన్స్ మరియు ఆలియా అభిమానులు తెగ మాట్లాడుకుంటూ ఈ ఫోటోలను లైక్ చేస్తూ తెగ షేర్ చేసుకుంటున్నారు. ఇటీవల గంగూబాయ్ సినిమాకు ఉత్తమ నటిగా జాతీయ అవార్డు అందుకున్న ఆలియా భట్ ప్రస్తుతం హిందీలో పలు సినిమాల్లో నటిస్తోంది. గర్భిణిగా ఉన్న సమయంలో కాస్త బ్రేక్ తీసుకున్న ఆలియా భట్ మళ్లీ స్పీడ్ పెంచింది. స్టార్ కిడ్ అనే ఇమేజ్ నుంచి చాలా త్వరగా బయట పడ్డ ఆలియా భట్ ముందు ముందు మరింత బిజీగా సినిమాలు చేస్తుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.